RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 18 పేజీలు - 08 మంగళవారం 16 డిసెంబర్ 2025

## చెదిరిన సర్పంచ్ కల


**- విఆర్ఎస్ తీసుకున్న ఎస్ఐకి ఓటమి**



**తొలి అక్షరం/కోదాడ,డిసెంబర్15:** ఐదు నెలల సర్వీస్ మిగిలి ఉండగానే స్వచ్ఛంద పదవీ విరమణ చేసి సర్పంచ్‌గా పోటీ చేసిన ఎస్ఐ ఓడిపోయారు. తన సర్పంచ్ కలను నెరవేర్చుకోలేక పోయారు. ఈ ఘటన కోదాడ మండలంలో వెలుగుచూసింది. కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థిగా పోటీ చేసిన వెంకటేశ్వర్లు ఓటమి పాలయ్యారు. రెండవ విడత ఎన్నికల్లో ఆయన సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన గుడిబండ గ్రామంలో ఎన్నికలు జరిగాయి. కాంగ్రెస్ రెబల్ అభ్యర్థి.. రేషన్ డీలర్ అయిన నాగయ్య చేతిలో 10 ఓట్ల తేడాతో వెంకటేశ్వర్లు ఓడిపోవడం గమనార్హం. పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు సూర్యాపేట జిల్లా కోదాడ ఎస్సై పోస్ట్ నుంచి వెంకటేశ్వర్లు వీఆర్ఎస్ తీసుకున్నారు. కోదాడ మండలం గుడిబండ గ్రామానికి చెందిన పులి వెంకటేశ్వర్లు కోదాడ టౌన్ లో ఎస్సైగా పని చేసేవారు. కానిస్టేబుల్‌గా పోలీస్ శాఖలో చేరిన ఆయన కష్టపడి పైకొచ్చారు. ఎస్సైగా పదోన్నతి పొందారు. ఐదు నెలల సర్వీస్ మిగిలి ఉండగానే ఆయన స్వచ్ఛంద పదవీ విరమణ నిర్ణయం తీసుకుని ఎన్నికల బరిలోకి దిగారు. తాను పుట్టి పెరిగిన గ్రామాన్ని అభివృద్ధి చేయాలనే ఈ నిర్ణయం తీసుకున్నానని చెప్పిన ఆయనకు గ్రామస్తులు అండగా నిలవకపోవడం గమనార్హం.

## జోర్డాన్ చేరుకున్న ప్రధాని మోడీ

**- ఘనంగా స్వాగతించిన భారత సంతతి ప్రజలు**



**తొలి అక్షరం/అమ్మాన్,డిసెంబర్ 15:** భారతీయ సంతతి భారత్–జోర్డాన్ సంబంధాలకు గణనీయమైన కృషి చేస్తున్నారని భారత ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. ప్రధాని మోదీకి జోర్డాన్ రాజధాని అమ్మాన్‌లో భారతీయ సంతతి నుంచి అపూర్వ స్వాగతం లభించింది. మూడు దేశాల పర్యటనలో భాగంగా సోమవారం మొదటి జోర్డాన్‌కు చేరుకున్న ప్రధాని మోదీని హోటల్ వద్ద జోర్డాన్ లోని భారత సంతతికి చెందిన వారు భారత జాతీయ జెండాను చేతబట్టి ప్రధాని మోదీకి నమస్కరించి స్వాగతం చెప్పారు. ఈ సందర్భంగా ప్రధాని వారిని ప్రేమతో పలుకరించారు. యోగ క్షేమాలు అడిగి మిగతా2లో...



## బిజెపి వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నితిన్ నబిన్


**పార్టీ కార్యాలయంలో బాధ్యత స్వీకరణ**

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,డిసెంబర్ 15:** బీజేపీ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితులైన బీహార్ మంత్రి నితిన్ నబిన్ బాధ్యతలు స్వీకరించారు. సోమవారం ఢిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, ఇతర పార్టీ మిగతా2లో...

## ముగిసిన మూడోదశ పోలింగ్ ప్రచారం

**17న పోలింగ్... మూడ్రోజులపాటు మద్యం బంద్**

**ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్**




**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 15 :** రాష్ట్రంలో తుది విడత పంచాయతీ ఎన్నికల ప్రచారం ముగిసింది.సోమవారం సాయంత్రంతో ప్రచారం ముగియగా, బుధవారం ఎన్నికలు జరుగనున్నాయి. డిసెంబర్ 11న తొలి విడత, 14న రెండో విడత పంచాయతీ ఎన్నికలు జరిగాయి. తుది విడత ఎన్నికలు డిసెంబర్ 17న జరగనున్నాయి. దీంతో అభ్యర్థుల ఎన్నికల ప్రచారం సోమవారం ముగిసింది. ఇన్ని రోజులు గ్రామాల్లో హోరెత్తించిన మైకులు మూగబోయ్యాయి. డిసెంబర్ 17న 182 మండలాలు 4157 గ్రామ పంచాయతీలు,28, 406 వార్డుల్లో పోలింగ్ జరగనుంది. తుది విడతలో 394 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. తుది విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 53 లక్షల 6వేల 401 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకో నున్నారు. ఇందులో 26 లక్షల 1861 పురుష ఓటర్లు, 27 లక్షల 4 వేల 394 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. అలానే146 మంది ఇతర ఓటర్లు ఉన్నారు. తుది విడత పంచాయతీ ఎన్నికల కోసం 36 వేల 483 పోలింగ్ కేంద్రాలను రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాటు చేసింది. ఎన్నికలు జరుగనున్న గ్రామాల్లో సోమవారం సాయంత్రం 6 గంటల నుంచి బుధవారం సాయంత్రం 6 గంటల వరకు మద్యం దుకాణాలు మూతపడనున్నాయి. బుధవారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు తుది విడత మిగతా2లో...




## ఢిల్లీ పర్యటనలో బిజీబిజీగా మంత్రి నారా లోకేష్

**పలువురు కేంద్ర మంత్రులను కలిసిన మంత్రి**

**అశ్వినీ వైష్ణవ్‌తో భేటీలో ఎఐ సెంటర్ ఏర్పాటుపై చర్చ**

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,డిసెంబర్ 15 :** ఢిల్లీ పర్యటనలో మంత్రి నారా లోకేష్ బిజీబిజీగా ఉన్నారు. పలువురు కేంద్రమంత్రులను కలుస్తూ రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై చర్చిస్తున్నారు. అలాగే కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో మంత్రి లోకేష్ సమావేశమయ్యారు. వివిధ ప్రాజెక్టులపై చర్చించారు. ఏపీలో నైపుణ్య గణనకు సహకారం అందించాలని కేంద్రమంత్రిని కోరారు. రాష్ట్రంలో నైపుణ్య గణన కోసం అత్యాధునిక ఏఐ టెక్నాలజీతో మిగతా2లో...

## ఓట్ చోరీ వ్యవహారం కాంగ్రెస్‌దే




## గాయకుడు బాలు అందరివాడు

**● మన తెలుగవాడు కావడం గర్వకారణం ● స్వరసరస్వతిని స్మరించుకోవడం అదృష్టం ● బాలు విగ్రహావిష్కరణలో వెంకయ్యనాయుడు**



**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 15 :** ప్రముఖ నేపథ్య గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించడం ఎంతో ఆనందదాయకమని, బాలును అభిమానింగా గౌరవించుకోవడం తెలుగువారిగా మనకంతా గర్వకారణమని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. రవీంద్ర భారతి ప్రాంగణంలో ప్రముఖ నేపథ్య గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం కాంస్య విగ్రహాన్ని సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, మంత్రి శ్రీధర్ బాబు, వివిధ రంగాలకు మిగతా2లో...



## ఉపాధిహామీని దెబ్బతీసే కుట్ర


**- పేదలను, రాష్ట్రాలను వంచిస్తున్న కేంద్రం**

**- కొత్త చట్టాన్ని వెంటనే ఉపసంహరించాలి: సీతక్క**

**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 15 :** మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందని తెలంగాణ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క మిగతా2లో...

## జీహెచ్ఎంసీలో డివిజన్ల పెంపుపై సవాలు

**● హైకోర్టులో రాంనగర్ వాసి పిటిషన్ ● నేడు విచారణ జరపనున్న హైకోర్టు**



**తొలి అక్షరం/హైదరాబాద్,డిసెంబర్ 15:** జీహెచ్ఎంసీలో డివిజన్ల పెంపును సవాలు చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. హైదరాబాద్‌లోని రాంనగర్‌కు చెందిన వినయ్ కుమార్ అనే వ్యక్తి ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. దీన్ని అత్యవసరంగా విచారించాలని న్యాయస్థానాన్ని విజ్ఞప్తి చేశారు. డివిజన్ల పునర్విభజనలో అభ్యంతరాలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోలేదని వినయ్‌కుమార్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. రాంనగర్ డివిజన్‌పై తన అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకునేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఈ పిటిషన్‌పై విచారణను జస్టిస్ విజయ్‌సేన్ రెడ్డి ధర్మాసనం మంగలశారం వాయిదా వేసింది. ఇదిలా ఉంటే.. జీహెచ్ఎంసీ మిగతా2లో...



## కొత్త సర్పంచ్‌లను ఇబ్బంది పెడితే సహించం

**వారికి అండగా జిల్లాల్లో ప్రత్యేక న్యాయ విభాగం ఏర్పాటు**

**నూతన సర్పంచుల సన్మాన కార్యక్రమంలో కెటిఆర్**

**తొలి అక్షరం/రాజన్నసిరిసిల్ల,డిసెంబర్ 15:** రాష్ట్రంలో కొత్తగా ఎన్నికైన సర్పంచులను ఇబ్బంది పెట్టాలని చూస్తే సహించేది లేదని, వారి రక్షణ కోసం ప్రతి జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ తరఫున ప్రత్యేక న్యాయ విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నామని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. సిరిసిల్లలోని తెలంగాణ భవన్‌లో రాజన్న సిరిసిల్ల జిల్లా నుంచి గెలుపొందిన నూతన సర్పంచుల సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గెలిచిన అభ్యర్థులను అభినందిస్తూ, వారికి భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. సర్పంచ్ ఎన్నికల్లో గెలిచిన బీఆర్ఎస్ మద్దతుదారులు మిగతా2లో...

## ఉత్తరాదిలో పెరిగిన చలి

**- ఢిల్లీలో పొగమంచుతో విమానాల ఆలస్యం**



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,డిసెంబర్ 15:** ఉత్తర భారతదేశాన్ని చలి గడ గడలాడిస్తుంది. రాజధాని ఢిల్లీని పొగమంచు కప్పేసింది. దీంతో విమానాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. ఢిల్లీ సహా పంజాబ్, పశ్చిమ బెంగాల్, జార్ఖండ్, ఉత్తర్ ప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు అనూహ్యంగా పడిపోవడంతో విపరీతమైన పొంగ మం చు కమ్ముకోవడంతో చలి తీవ్రత పెరిగిపోయింది. ఉదయం పూట హైవే పై దట్టంగా పొగమంచు కమ్ముకోవడంతో ఎదురె దురుగా వస్తున్న వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నా యని. దీంతో వాహనదారులు ఎంతో ఇబ్బందిపడుతున్నారు. ఢిల్లీ- ఎన్సీఆర్ ప్రాంతంలో పొగమంచి విపరీతంగా కమ్మేసింది. దీం తో విమాన, రైలు రాకపోకలపై ప్రభావం పడింది. ఢిల్లీ ఎయిర్‌పోర్ట్ ఒకేసారి 100కు మిగతా2లో...

## ముగిసిన మూడోదశ పోలింగ్ ప్రచారం

ఓటర్లు, 27 లక్షల 4 వేల 394 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. అలానే146 మంది ఇతర ఓటర్లు ఉన్నారు. తుది విడత పంచాయతీ ఎన్నికల కోసం 36 వేల 483 పోలింగ్ కేంద్రాలను రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాటు చేసింది. ఎన్నికలు జరుగనున్న గ్రామాల్లో సోమవారం సాయంత్రం 6 గంటల నుంచి బుధవారం సాయంత్రం 6 గంటల వరకు మద్యం దుకాణాలు మూతపడనున్నాయి. బుధవారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు తుది విడత గ్రామ పంచాయతీ పోలింగ్ జరగనుంది. 2గంటల నుంచి కౌంటింగ్ జరిగిప ఫలితాలు ప్రకటిస్తారు. ఇక రెండో విడత పంచాయతీ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ దుమ్మురేపింది. మొత్తం 4,333 స్థానాల్లో సగాని కంటే ఎక్కువ గెలిచి ఆధిక్యాన్ని చాటారు. సిద్దిపేట, కుమురం భీం, జనగామ, నిర్మల్ జిల్లాల మినహా మిగిలిన జిల్లాల్లో కాంగ్రెస్ బలపరిచిన వారే మెజారిటీ స్థానాలను కైవసం చేసుకున్నారు. తొలి విడత మాదిరిగానే రెండో విడతలోనూ ప్రతిపక్ష బీఆర్ఎస్ గట్టి పోటీ ఇచ్చి రెండో స్థానంలో నిలిచింది. బీజేపీ మద్దతుదారులకు నిర్మల్ జిల్లాలో మెజారిటీ స్థానాలు వచ్చాయి. మూడో విడతలో మొత్తం 394 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. పోలింగ్‌ను దృష్టిలో ఉంచుకుని, పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు పటిష్ట భద్రత ఏర్పాట్లు చేస్తున్నారు.

## జీహెచ్ఎంసీలో డివిజన్ల పెంపుపై సవాలు

(మొదటి పేజీ తరువాయి)

డివిజన్ల విభజన అశాస్త్రీయంగా జరిగిందని ఆరోపిస్తూ కమిషనర్‌కు బీఆర్ఎస్ వినతి పత్రం అందజేశారు. వార్డుల విభజనను పునఃపరిశీలించాలని కోరారు. జీహెచ్ఎంసీలో డివిజన్ల పునర్విభజనకు ఆదేశాలిస్తూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో నగరాన్ని 300 డివిజన్లుగా విభజించారు. ఆయా డివిజన్లకు హద్దులను ప్రకటిస్తూ కొన్నిరోజుల క్రితం ప్రభుత్వం గెజిట్ ప్రచురించింది. గతంలోని డివిజన్లతో పోలిస్తే పాత జీహెచ్ఎంసీలోని డివిజన్ల సంఖ్య దాదాపు రెట్టింపయ్యింది. దీంతో జీహెచ్ఎంసీలో పునర్విభజన ప్రక్రియపై అభ్యంతరాలు పోటెత్తుతున్నాయి. అధికార పార్టీ నేతల నుంచి విపక్షాలు, కాలనీ సంఘాలు, స్థానికులు ఇలా అన్ని వర్గాలు తీవ్రంగా సర్కారును తీరును ఎండగడుతున్నాయి. వార్డులోని ఓటర్ల సంఖ్య, భౌగోళిక స్వరూపం, సరిహద్దులను సమన్వయం చేసుకుని చేపట్టాల్సిన వార్డుల విభజనలో శాస్త్రీయత ఏ మాత్రం పాటించలేదంటూ భగ్గుమంటున్నాయి. 300 వార్డులను విభజించిన అధికారులు గందరగోళ పరిస్థితుల్లోకి తీసుకువచ్చారని, ఇంత హడావుడిగా విలీనం, వికేంద్రీకరణ పక్రియను చేపట్టాల్సిన అవసరం ఏం వచ్చిందంటూ మండిపడుతున్నారు. ఈ నేపథ్యంలోనే డీలిమిటేషన్ పై అభ్యంతరాలు, సలహాల స్వీకరణ వారం వ్యవధి గడువు తుది దశకు చేరింది. బీఆర్ఎస్, ఎంఐఎం ఎమ్మెల్యేలు, బీజేపీ కార్పొరేటర్లు పెద్ద ఎత్తున పునర్విభజన జరుగుతున్న తీరుపై విమర్శించారు. రెండు రోజుల్లో అభ్యంతరాల గడువు ముగియనున్నది. ఇప్పటి వరకు 1328 మంది అభ్యంతరాలను వ్యక్తం చేశారు. ప్రధానంగా అభ్యంతరాలను 25 వేల ఓటర్లకు మించకుండా వార్డులను ఏర్పాటు చేయాలని, ప్రస్తుతం ఉన్న వార్డుల పేర్లను మార్చాలని అభ్యంతరాలను వ్యక్తం చేస్తుండడం గమనార్హం. జీహెచ్ఎంసీలోకి 27 పట్టణ స్థానిక సంస్థల విలీనం, వార్డుల డీలిమిటేషన్ పై ఈ నెల 16న జరగనున్న కౌన్సిల్‌లో బలంగా గళం విన్పించేందుకు బీఆర్ఎస్, బీజేపీ కార్పొరేటర్లు సిద్ధమయ్యారు.. వార్డుల పునర్విభజనపై జీహెచ్ఎంసీ అభ్యంతరాలు, సలహాలు స్వీకరిస్తుండగా, ఇప్పటికే పలువురు మేయర్‌ను కలిసి పునర్విభజన అశాస్త్రీయంగా, ఒక వర్గానికి రాజకీయ ప్రయోజనాన్ని చేకూర్చేలా జరుగుతున్నదని ఆరోపించారు. ఈ క్రమంలోనే కౌన్సిల్ సమావేశంలో కూడా పునర్విభజనపై నిరసనలు చేపట్టేందుకు సిద్ధమైన వేళ మంగళవారం జరిగే కౌన్సిల్ సమావేశం సర్వత్రా ఆసక్తి నెలకొంది.

## ఉపాధిహామీని దెబ్బతీసే కుట్ర

(మొదటి పేజీ తరువాయి)

ఆరోపించారు. పథకం పేరునే కాకుండా దాని ఆత్మను, అమలు విధానాన్ని మార్చేలా కేంద్రం వ్యవహరిస్తోందని విమర్శించారు. కేంద్రం తన నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామీణ పేదలకు ఉపాధి భరోసా కల్పించాలన్న మహాత్మాగాంధీ ఆలోచనలకు విరుద్ధంగా కేంద్రం తీసుకుంటున్న నిర్ణయాలను ఆమె తప్పుబట్టారు. కేంద్ర విధానం పేదలను, రాష్ట్రాలను శిక్షించే విధంగా ఉందని ఆక్షేపించారు. మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును ' వికసిత్ భారత్– గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్' గా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో ప్రవేశపెట్టిన బిల్లును ఆమె తప్పుబట్టారు. గతంలో వంద శాతం నిధులు వెచ్చించి.. పథకాన్ని అమలు చేసిన కేంద్రం ఇప్పుడు తన వాటాను 60 శాతానికి తగ్గించి, మిగిలిన 40 శాతం భారాన్ని రాష్ట్రాలపై మోపడం అన్యాయమని మంత్రి సీతక్క అన్నారు. ఇది రాష్ట్రాల ఆర్థిక స్థితిపై తీవ్ర ప్రభావం చూపే నిర్ణయమని, కేంద్రం తన బాధ్యతల నుంచి తప్పించుకునే ప్రయత్నమేనని విమర్శించారు. పథకం పేరు నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించడం ద్వారా గాంధీజీ ఆలోచనలు, విలువల పట్ల కేంద్ర ప్రభుత్వానికి ఉన్న వ్యతిరేక వైఖరి స్పష్టంగా కనిపిస్తోందని సీతక్క ఆరోపించారు.

## గాయకుడు బాలు అందరివాడు

(మొదటి పేజీ తరువాయి)

చెందిన ప్రముఖులతోపాటు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం కుటుంబ సభ్యులు హాజరయ్యారు. అనంతరం రవీంద్ర భారతిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు మాట్లా డుతూ.. భావితరాల కోసమే రవీంద్రభారతి లో బాల సుబ్రహ్మణ్యం విగ్రహం ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. స్వర సార్వభౌమత్వానికి బాల సుబ్రహ్మణ్యం నిలువెత్తు నిదర్శనమని అభివర్ణించారు. ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం ఎందరికో ఆదర్శంగా నిలిచారన్నారు. నెల్లూరులోని తన ఇంటిని వేద పాఠశాలకు బాలు ఇచ్చేశారని గుర్తు చేశారు. బాలు మన మధ్య లేకున్నా.. పాట రూపంలో మనతోనే ఉన్నారని చెప్పారు. ప్రతిఒక్కరి మనస్సులో బాలసుబ్రహ్మణ్యం చిరస్థాయిగా నిలిచిపోతారని తెలిపారు. తన తండ్రి, ప్రముఖ గాయకుడు బాల సుబ్రహ్మణ్యం రాజకీయాలకు అతీతంగా ఉండేవారని ఎస్పీ చరణ్ (÷ాఖ అఠజీసజీని) గుర్తుచేసుకున్నారు. ఆయనకు అందరూ ఒకటే అని పేర్కొన్నారు. రవీంద్ర భారతి ఆవరణలో ఎస్పీ బాలు విగ్రహావిష్కరణ కార్యక్రమంలో చరణ్ మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం, తెలుగు ప్రజలు, బాలు విగ్రహం ఏర్పాటుకు నాలుగేళ్లుగా కృషి చేసిన బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. తన తండ్రి అందరితో ఎంత స్నేహపూర్వకంగా ఉండేవారన్న దానికి ఈ కార్యక్రమం ఓ నిదర్శనమన్నారు.మరోవైపు.. హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం కాంస్య విగ్రహం ఏర్పాటు చేయడాన్ని తెలంగాణ వాదులు, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితతో పాటు ఉద్యమకారుడు పృథ్వీరాజ్ తీవ్రంగా వ్యతిరేకించారు. విగ్రహ ఆవిష్కరణ సమయంలో నిరసన తెలిపేందుకు సిద్ధమైన తెలంగాణ వాదులను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. రవీంద్ర భారతితో పాటు ఆ పరిసర ప్రాంతాల్లో భారీగా పోలీసులను మోహరించారు.

## ఉత్తరాదిలో పెరిగిన చలి

(మొదటి పేజీ తరువాయి)

పైగా విమానాలను రద్దు చేసినట్లు తెలుస్తుంది. అంతేకాదు 300 విమానాలు ఆలస్యంగా నడుస్తున్నట్లు సమాచారం. మరోవైపు పొగమంచు కారణంగా సుమారు వంద రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఢిల్లీలో పొగమంచు పరిస్థిసి నేపథ్యంలో ఢిల్లీ ఎయిర్ పోర్ట్ ప్రయాణికులకు కీలక సూచన జారీ చేసింది. ప్రయాణికులు ఎప్పటికప్పుడు తమ విమానాల స్టేటస్ చెక్ చేసుకోవాలని తెలిపింది. ఎయిర్‌లైన్ సిబ్బంది వాతావరణ పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తున్నాయని, ఢిల్లీ విమానాశ్రయ అధికారులతో సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపింది. భద్రతా ప్రోటోకాల్ కు అనుగుణంగా పనిచేస్తున్నాయని ఎయిర్‌లైన్స్ పేర్కొంది. మరోవైపు ఇండిగో, ఎయిర్ ఇండియా వాతావరణ పరిస్థితిలు దృష్ట్యా పలు విమానాలు రద్దు కాగా, మరికొన్ని విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయని తెలిపింది. విమానాల స్టేటస్ గురించి తెలుసుకోవాలంటే వెబ్ సైట్స్ కి వెళ్లి చెక్ చేసుకోవాల్సిందిగా సూచించింది.

## కొత్త సర్పంచ్‌లను ఇబ్బంది పెడితే సహించం

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ పార్టీ బెదిరింపులకు భయపడవద్దని కేటీఆర్ భరోసా ఇచ్చారు. 'మిమ్మల్ని సస్పెండ్ చేస్తాం, ఇబ్బంది పెడతాం అని ఎవరైనా అధికారులు గానీ, పాలకపక్ష నేతలు గానీ బెదిరిస్తే ఒక్క క్షణం కూడా ఆలోచించకండి. వెంటనే పార్టీని సంప్రదించండి. మీ కోసం ప్రతి జిల్లాలో లీగల్ సెల్ ఏర్పాటు చేస్తున్నాం. అరగంటలో పార్టీ యంత్రాంగం మీకు అండగా నిలుస్తుంది, కోర్టు ద్వారా మన హక్కుల కోసం కొట్లాడుదాం' అని కేటీఆర్ స్పష్టం చేశారు. రాజ్యాంగ బద్ధంగా గ్రామాలకు రావాల్సిన కమిషన్ నిధులను ఎవరూ ఆపలేరని, ఆ నిధులు సాధించుకునే బాధ్యత తాము తీసుకుంటామని హామీ ఇచ్చారు. కేవలం రెండేళ్ల పాలనలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని కేటీఆర్ విమర్శించారు. రైతుబంధు, రుణమాఫీ, పెన్షన్లు, మహిళలకు తులం బంగారం వంటి హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో 40 నుండి 70 శాతం స్థానాల్లో బీఆర్ఎస్ మద్దతుదారులు గెలవడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. సూర్యాపేట జిల్లాలో మల్లయ్య యాదవ్ హత్య, తిప్పర్తిలో కిడ్నాప్ వంటి ఘటనలను ప్రస్తావిస్తూ.. కాంగ్రెస్ పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి పంచాయతీ ఎన్నికల్లో ప్రచారం చేసిన ప్రజల వ్యతిరేకత నుంచి కాంగ్రెస్‌ని కాపాడలేకపోయారని కేటీఆర్ అన్నారు. మంత్రులు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీ నాయకుల అరాచకాలకు బెదరకుండా భయపడకుండా ప్రజలు మా పార్టీ నేతలు నిలబడ్డారని.. అందుకే అత్యధిక స్థానాల్లో ప్రతిపక్షంలో ఉన్న మా పార్టీని గెలిపించారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పట్ల నెలకొన్న తీవ్రమైన అసంతృప్తికి వ్యతిరేకతకు పంచాయతీరాజ్ ఎన్నికల ఫలితాలు నిదర్శనం అన్నారు.సర్పంచులు కేవలం పదవులను అలంకారప్రాయంగా కాకుండా, గ్రామ అభివృద్ధికి సాధనంగా వాడుకోవాలని కేటీఆర్ సూచించారు. సూర్యాపేట జిల్లాలోని 'ఏపూర్' గ్రామాన్ని ఉదాహరణగా తీసుకుంటూ.. అక్కడ చెక్ డ్యాంలు, వైకుంఠధామం, పల్లె ప్రకృతి వనం వంటి నిర్మాణాలతో ఆ గ్రామం దేశంలోనే ఉత్తమ పంచాయతీగా అవార్డు పొందిందని గుర్తుచేశారు. ఐదేళ్ల తర్వాత ప్రజలు మనల్ని గుర్తుపెట్టుకోవాలంటే, మనం చేసిన పనే మనకు శ్రీరామరక్ష అని హితవు పలికారు. పల్లె ప్రగతి ద్వారా ప్రతి ఊరిలో నర్సరీ, డంప్ యార్డ్, ట్రాక్టర్, వైకుంఠధామం వంటివి ఏర్పాటు చేసి గ్రామాల రూపురేఖలు మార్చామని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల పక్రియ పూర్తయిన వెంటనే, గెలిచిన సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలకు పంచాయతీ రాజ్ చట్టం, విధులు, హక్కులపై అవగాహన కల్పించేందుకు నిపుణులతో ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహిస్తామని కేటీఆర్ వెల్లడించారు. మిగిలిన విడత ఎన్నికల్లోనూ పార్టీ శ్రేణులు కష్టపడి గులాబీ జెండా ఎగురవేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. దేశ జనాభాలో కేవలం 3 శాతం ఉన్న తెలంగాణ, కేంద్రం ప్రకటించిన ఉత్తమ పంచాయతీ అవార్డుల్లో 30 శాతం కైవసం చేసుకుందని, ఇది కేసీఆర్ పాలన దక్షతకు నిదర్శనమని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ రికార్డును దేశంలో ఏ రాష్ట్రం కూడా సాధించలేదని అన్నారు. ప్రతి గ్రామంలో కనీస మౌలిక వసతులను ఏర్పాటు చేశామని ప్రతి గ్రామానికి పరిశుద్ధ నిర్వహణ నుంచి మొదలుకొని పచ్చదనం వరకు తాగునీటి సరఫరా వరకు అన్ని రంగాల్లో అద్భుతమైన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. అందుకే తెలంగాణ పంచాయతీ రాజ్ వ్యవస్థకు కేంద్రం నుంచి అనేక అంశాల్లో ఉత్తమ గ్రామ పంచాయతీలు ఉత్తమ జిల్లా పరిషత్తులు అవార్డులను దక్కించుకున్నాయని అన్నారు.

## జోర్డాన్ చేరుకున్న ప్రధాని మోడీ

(మొదటి పేజీ తరువాయి)

తెలుసుకున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఇవాళ డిసెంబర్ 15 నుంచి 18 వరకు జోర్డాన్, ఇథియోపియా, ఒమన్ మూడు దేశాల్లో పర్యటిస్తారు. ఈ పర్యటన ద్వారా ఆయా దేశాలతో పురాతన సంస్కృతిక సంబంధాలతో పాటు ఆధునిక ద్వైపాక్షిక భాగస్వామ్యాలను మరింత బలోపేతం చేయాలన్నది ప్రధాని పర్యటన ప్రధాన లక్ష్యం. ప్రధాని మోదీ.. జోర్డాన్ సందర్శన భారత్–జోర్డాన్ దౌత్య సంబంధాల 75వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని జరుగుతోంది. ఈ పర్యటనలో ప్రధాని మోదీ.. జోర్డాన్ రాజు అబ్దుల్లా ఎఎ ఇబ్న్ అల్ హుస్సేన్, ఆ దేశ ప్రధాని జాఫర్ హసన్‌లతో భేటీ కానున్నారు. జోర్డాన్ పర్యటన ప్రధాని మోదీ ఇథియోపియా, ఒమన్ దేశాల్లో పర్యటిస్తారు.

## బిజెపి వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నితిన్ నబిన్

(మొదటి పేజీ తరువాయి)

నాయకుల సమక్షంలో ఆయన బాధ్యతలు చేపట్టారు. బీజేపీ ప్రధాన కార్యాలయానికి చేరుకున్న తర్వాత నితిన్ నబిన్‌కు ఘన స్వాగతం లభించింది. అమిత్ షా, నడ్డా, పీయూష్ గోయల్, ధర్మేంద్ర ప్రధాన్, రవిశంకర్ ప్రసాద్, ఢిల్లీ సీఎం రేఖ గుప్తా సహా వివిధ నాయకులు ఆయనకు ఘనంగా స్వాగతం చెప్పారు. అనంతరం ఆయన బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన తర్వాత పార్టీ నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి నబిన్ మాట్లాడుతూ.. నాలాంటి చిన్న కార్యకర్తకు పార్టీ చాలా పెద్ద బాధ్యత అప్పగించిందన్నారు. కార్యకర్తల నిబద్ధత, కృషిని పార్టీ గుర్తిస్తుందనడానికి ఇదే నిదర్శమని చెప్పారు. దివంగత నవీన్ కిశోర్ ప్రసాద్ సిన్హా కొడుకే నితిన్ నబీన్. కాయస్త కమ్యూనిటీకి చెందిన ఆయన.. ఇప్పటివరకూ ఐదుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2006లో ఆయన తండ్రి నవీన్ కిశోర్ మరణంతో పాట్నా వెస్ట్ అసెంబ్లీ సీటుకు ఉప ఎన్నిక నిర్వహించారు. ఈ ఎన్నికకు బీజేపీ అధిష్టానం నితిన్‌ను నిలబెట్టింది. అప్పటి నుంచి గత రెండు దశాబ్దాల్లో ఆయన ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఇటీవల ముగిసిన బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ప్రస్తుతం బంకీపూర్ నియోజకవర్గానికి ఆయన ప్రాతినిధ్యం వహిస్తోన్న నబిన్ బీహార్ ప్రజా పనుల శాఖ మంత్రిగా పనిచేస్తున్నారు. ఈ క్రమంలోనే బీజేపీ పార్లమెంటరీ బోర్డు పార్టీ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్?గా నితిన్ నబిన్?ను నియమించింది. త్వరలోనే బీజేపీ జాతీయ అధ్యక్షుడిగానూ ఆయనకు బాధ్యతలు ఇచ్చే అవకాశం ఉన్నట్లు బీజేపీ వర్గాల సమాచారం.

## ఢిల్లీ పర్యటనలో బిజీబిజీగా మంత్రి నారా లోకేష్

(మొదటి పేజీ తరువాయి)

రూపొందించిన నైపుణ్యం పోర్టల్ గురించి కేంద్రమంత్రికి వివరించారు. మంగళగిరిలో నిర్వహించిన పైలెట్ ప్రాజెక్ట్, అందులో ఎదుర్కొన్న సమస్యలు అధిగమించడానికి ఏఐ ఆధారిత ఇంటర్వ్యూ విధానం తీసుకొచ్చామని తెలిపారు. త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే నైపుణ్య గణనకు కేంద్ర సహాయం కావాలని లోకేష్ కోరారు. దీనిపై కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ సానుకూలంగా స్పందించారు. అలాగే రాష్ట్రంలో యువ పారిశ్రామికవేత్తలు, ఔత్సాహిక వ్యవస్థాపకులకు అద్భుతమైన వేదికగా ఏర్పాటు చేసిన రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు ఓ।తిబిజ స్టార్టప్ హబ్ మద్దతుగా నిలవాలని కేంద్రమంత్రిని విజ్ఞప్తి చేశారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లో సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ఏర్పాటుకు సహకారం అందించాలన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ మిషన్ కింద రాష్ట్రంలో ఏఐ విస్తృతి వేగవంతానికి మద్దతుగా నిలవాలని కేంద్రమంత్రిని మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. మంత్రి లోకేష్ వెంట కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని, ఎంపీలు ఉన్నారు. అలాగే కేంద్రమంత్రి జయంత్ చౌదరితో ఆయన భేటీ అయ్యారు. విశాఖలో జాతీయ నైపుణ్య శిక్షణ సంస్థ ఏర్పాటు చేయాలని కోరారు. అంతకుముందు తెదేపా పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో ఎంపీలతో లోకేశ్ సమావేశమయ్యారు.

## ఓట్ చోరీ వ్యవహారం కాంగ్రెస్‌దే

- ఇండియా కటమికి దానితో సంబంధం లేదు
- కాశ్మీర్ సిఎం ఒమర్ అబ్దుల్లా సంచలన వ్యాఖ్య

**తొలి అక్షరం/శ్రీనగర్,డిసెంబర్ 15:** ఓట్ల చోరీ ఆరోపణలతో విపక్ష పార్టీలు కేంద్రాన్ని లక్ష్యంగా చేసుకుంటున్నాయి. ముఖ్యంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దీన్ని ప్రధాన అస్త్రంగా మలచుకున్నారు. ఈ క్రమంలోనే ప్రతిపక్ష 'ఇండియా' కూటమిలోని ఎన్సీ నేత, జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా కీలక వ్యాఖ్యలు చేశారు. ఓట్ల చోరీ అంశాన్ని కాంగ్రెస్ లేవనెత్తుతోందని, దీనికి 'ఇండియా' కూటమికి ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఆరోపిస్తున్న ఓట్ల చోరీ, ఎన్నికల్లో అక్రమాలపై సీఎం ఒమర్ అబ్దుల్లా మాట్లాడుతూ.. ఇండియా కూటమికి ఈ వ్యవహారంతో ఎటువంటి సంబంధం లేదు. ప్రతి పార్టీకి తన సొంత అజెండాను నిర్దేశిరచుకునే స్వేచ్ఛ ఉంది. ఓట్ల చోరీ, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)లను హస్తం పార్టీ తన ప్రధాన అంశాలుగా చేసుకుంది. ఏం చేయాలో వాళ్లకి మనం చెప్పలేం కదా అని అన్నారు. ఈ అంశంపై కాంగ్రెస్ దిల్లీలో 'ఓట్ చోర్... గద్దీ ఛోడ్' బహిరంగ సభ నిర్వహించిన మరుసటి రోజే ఆయన స్పందించారు.'ఇండియా' కూటమి పరిస్థితి వెంటిలేటర్‌పై ఉన్నట్లుందని ఒమర్ అబ్దుల్లా ఇటీవల వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. బిహార్ ఎన్నికల విషయంలో విపక్ష కూటమి పట్టింపు లేనట్లుగా వ్యవహరించిందని ఆరోపించారు. మరోవైపు.. దిల్లీ సభలో రాహుల్ గాంధీ ప్రసంగిస్తూ.. కేంద్రంలోని మోదీ సర్కారును గద్దె దించేందుకు కాంగ్రెస్ కంకణం కట్టుకుందని, సత్యం.. అహింసా మార్గంలోనే దానిని సాధిస్తామన్నారు. భాజపా కోసం ఎన్నికల సంఘం పనిచేస్తోందని ఆరోపించారు.

## బిజెపి నుంచి కూతురు సర్పంచ్

### - బిఆర్ఎస్ నుంచి తండ్రి ఉప సర్పంచ్




**తొలి అక్షరం/జనగామ,డిసెంబర్ 15:** రెండో విడత సర్పంచ్ ఎన్నికల్లో పలు ఆసక్తికర ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. తాజాగా జనగామ జిల్లా వెంకిర్యాల గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. వెంకిర్యాలలో బీజేపీ బలపరిచిన గొల్లపల్లి అలేఖ్య సర్పంచ్‌గా విజయం సాధించగా, ఆమె తండ్రి గొల్లపల్లి పర్శయ్య ఉప సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. ఉప సర్పంచ్ ఎన్నికల్లో వార్డు సభ్యులు బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులకు సమానంగా మద్దతు పలకడంతో సర్పంచ్ అలేఖ్య తన ఓటును బీఆర్ఎస్ మద్దతుదారుడైన తన తండ్రి గొల్లపల్లి పర్శయ్యకు వేయడంతో బీఆర్ఎస్ ఉప సర్పంచ్‌గా తండ్రి, సర్పంచ్‌గా కుమార్తె గెలుపొందడం విశేషం.

# ఆదరించ గెలిపించారు అభివృద్ధి చేసి చూపిస్తా...

**ఈ విజయం నా ఒక్కడిదే కాదు నన్ను గెలిపించిన ప్రతి ఒక్కరిది**

**గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలే గ్రామాల్లో కనిపిస్తున్నాయి**

**కక్కులూరు గ్రామ సర్పంచ్‌గా భారీ మెజార్టీతో గెలుపొందిన కలాల్ కృష్ణ గౌడ్**





**తొలి అక్షరం/షాబాద్, డిసెంబర్16:** స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం కక్కులూరు గ్రామ సర్పంచ్ గా కలాల్ కృష్ణ గౌడ్ భారీ మెజార్టీతో గెలుపొందారు. ఇంత భారీ మెజార్టీతో గెలిపించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు ఈ గెలుపు నా ఒక్కడిదే కాదని నన్ను గెలిపించిన కక్కులూరు గ్రామస్తుల ప్రతి ఒక్కరిదని అన్నారు. నాపై నమ్మకం ఉంచి ఇంత మెజారిటీతో ఆదరించి గెలిపించారు. గ్రామాన్ని అభివృద్ధి చేయడంలో అందరి సలహా సూచనలతో కక్కులూరు గ్రామాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టిద్దామని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలే నా ఈ గెలుపుకు కారణమని అన్నారు. గత ప్రభుత్వంలో మిషన్ భగీరథ ద్వారా వందల కిలోమీటర్ల పైప్ లైన్ వేసి గ్రామంలోని ప్రతి ఇంటికి నల్ల కలెక్షన్ ద్వారా మంచినీళ్లు అందించిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందని అన్నారు. అలాగే మిషన్ కాకతీయలో భాగంగా ప్రతి గ్రామంలో చెరువులను బాగు చేసుకుని చెరువులలో నీరు పుష్కలంగా ఉండేటట్లు తద్వారా బోర్లు ఎండిపోకుండా సంవత్సరంలో రెండు పంటలకు నీరు అందే విధంగా భూగర్భ జలాలను అభివృద్ధి చేశారని. అలాగే రైతు బీమా నువ్వు సమర్థవంతంగా అమలు చేయడం వలన ఏ రైతు ప్రమాదం బారిన పడి చనిపోయిన వారం లోపల బీమా డబ్బులు బ్యాంకు ఖాతాలో జమ అయ్యాయని అదేవిధంగా రైతు భరోసా కెసిఆర్ కిట్ల ద్వారా ప్రతి ఆడపిల్లకు లబ్ధి జరిగిందని అలాగే కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లాంటి స్కీముల ద్వారా ఆడపిల్లల పెళ్లికి ఆర్థిక చేయుత అందించి తల్లిదండ్రులకు భరోసా కల్పించాలని అన్నారు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలయింది అధికారంలోకి వచ్చి ఎక్కడ అభివృద్ధి అనే మాటనే వినిపించడం లేదు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అడ్రస్ లేకుండా పోయాయని కలాల్ కృష్ణ గౌడ్ దుయ్యబట్టారు. ఈ రెండు సంవత్సరాలలో కక్కులూరు గ్రామంలో ఇప్పటివరకు ఒక అభివృద్ధి కార్యక్రమం కూడా జరగలేదని మా ఊరిలో సీసీ రోడ్లు అధ్వాన్నంగా తయారయ్యాయని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని ఊదరగొట్టారు. కనీసం కాంగ్రెస్ కార్యకర్తలకు కూడా ఇవ్వలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని అన్నారు. మరొక్కసారి నా విజయానికి బాటలు వేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తూ ఈ విజయం కక్కులూరు గ్రామస్తుల అందరిదని అన్నారు.

## విద్యా – సేవల నుంచి ప్రజాసేవకు అడుగుపెట్టిన వేముల శ్రీనివాస్

**ఇనుగుర్తి గ్రామ పంచాయతీలో ప్రజాప్రతినిధిగా తొలి అడుగు**


**విజయానికి గౌడ కౌండిన్య సంక్షేమ సంఘం ఘన సన్మానం**



**తొలి అక్షరం/ఇనుగుర్తి డిసెంబర్ 15:** ఇనుగుర్తి గ్రామ పంచాయతీ ఎన్నికలలో 4వ వార్డు సభ్యునిగా విద్యావంతుడు వేముల శ్రీనివాస్ గౌడ్ ఘన విజయం సాధించి ప్రజాప్రతినిధిగా ఆరంగేట్రం చేయడంతో గౌడ కౌండిన్య సంక్షేమ సంఘం తరపున ఆయనకు బొకే, శాలువాతో ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు కూటికంటి మధు గౌడ్ మాట్లాడుతూ, విద్యాబోధనతో అనేక మంది విద్యార్థుల భవితకు వెలుగు నింపిన వేముల శ్రీనివాస్ సామాజిక సేవలోనూ ముందుండే వ్యక్తి అని ప్రశంసించారు. ప్రజాప్రతినిధిగా ఎన్నికైన నేటి నుంచే గ్రామ అభివృద్ధి, ప్రజాసేవకు నిరంతరం అంకితభావంతో పనిచేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు.ప్రస్తుతం గౌడ కౌండిన్య సంక్షేమ సంఘం కోశాధికారిగా సేవలందిస్తున్న వేముల శ్రీనివాస్, సంఘ కార్యకలాపాలను మరింత విస్తృతంగా ప్రజలకు చేరువ చేసే దిశగా కృషి చేస్తారని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు కూటికంటి మధు, ఉపాధ్యక్షులు గందు అజయ్‌తో పాటు నాయకులు దుబ్బాక రవి, కూటికంటి కిరణ్, వేముల వీరేష్, గండి సతీష్, గడ్డం సునీల్, కందునూరి రాకేష్, పాల జీవన్ కుమార్, పాల జీవన్ ఆనంద్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## ఉన్నోళ్లూ పోయినోళ్ళ తీపి గురుతులు: షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**కీర్తిశేషులు చేగురి గోపాల్ గౌడ్ దినకర్మ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే**



**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్ 15:** ఉన్నోళ్ళూ పోయినోళ్ళ తీపి గురుతులు.. అంటూ ఓ సినీ గేయ రచయిత ఆచార్య ఆత్రేయ అన్నట్టు మనవాళ్ళు మనకు దూరం అయినా వారి జ్ఞాపకాలు ఎల్లప్పుడూ మనతోనే ఉంటాయని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు.ఫరూక్ నగర్ మండలం దేవునిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రాజు గౌడ్ తండ్రి కీర్తిశేషులు చేగురి గోపాల్ గౌడ్ దినకర్మ కార్యక్రమానికి సోమవారం స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తదితర పార్టీ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కీర్తిశేషులు చేగురి గోపాల్ గౌడ్ చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. చావు పుట్టుకలు సహజమని పోయినవాళ్ళ జ్ఞాపకాలను నెమరు వేసుకొని వారి పేరిట మంచి కార్యక్రమాలు సమాజానికి చేయాలని ఎమ్మెల్యే శంకర్ సూచించారు. మన నుండి దూరమైన వారి ఆశీస్సులు కుటుంబ సభ్యుల పైన ఎల్లవేళలా ఉంటాయని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారత ఆదివాసీ కాంగ్రెస్ చైర్మన్ విక్రాంత్ భూరియాతో భుక్య శోభన్‌బాబు మర్యాదపూర్వక భేటీ

**కర్ణాటక ఆదివాసీ సమస్యలపై ప్రత్యేక దృష్టి - సంఘటిత కార్యాచరణకు పిలుపు**



**తొలి అక్షరం/ఇనుగుర్తి డిసెంబర్ 15:** అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) ఆధ్వర్యంలోని అఖిల భారత ఆదివాసీ కాంగ్రెస్ జాతీయ కోఆర్డినేటర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న భుక్య శోభన్‌బాబు గారు నేడు న్యూఢిల్లీలో అఖిల భారత ఆదివాసీ కాంగ్రెస్ చైర్మన్ శ్రీ విక్రాంత్ భూరియా గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆదివాసీ సముదాయాల హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారం, భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. ఈ భేటీలో శ్రీ విక్రాంత్ భూరియా మాట్లాడుతూ, కర్ణాటక రాష్ట్రంలో నివసిస్తున్న ఆదివాసీ సముదాయాలు ఎదుర్కొంటున్న భూ హక్కులు, ఉపాధి, విద్య, సంక్షేమ పథకాల అమలు వంటి కీలక సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అలాగే, ఆదివాసీ ప్రజల విశ్వాసాన్ని మరింత బలపరిచే విధంగా కాంగ్రెస్ పార్టీని గ్రామ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు.దీనికి ప్రతిస్పందనగా భుక్య శోభన్‌బాబు మాట్లాడుతూ, తనపై ఉంచిన విశ్వాసానికి మరియు అప్పగించిన కీలక బాధ్యతకు పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కర్ణాటక రాష్ట్రంలోని ఆదివాసీ ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, న్యాయ సాధన కోసం నిరంతరం పోరాడతానని, అప్పగించిన బాధ్యతలను పూర్తి నిబద్ధతతో, బాధ్యతాయుతంగా నిర్వర్తిస్తానని హామీ ఇచ్చారు.

## చదువుతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ ఘనపరుస్తున్న.. యూనిక్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థిలు

**విద్యార్థి శివని అభినందించి బహుమతిని అందించిన యూనిక్ స్కూల్ ప్రిన్సిపాల్ నరేందర్**






**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్ 15:** సోనియా గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని శాసనసభ సభ్యుడు వీర్లపల్లి శంకర్ సహకారంతో షాద్‌నగర్ పట్టణంలోని "సాయి రాజా కన్వెన్షన్ హాల్" లో సోనియా గాంధీ టౌన్ లెవెల్ చెస్ పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వాహకుడు వానరాశి జగన్ సారథ్యంలో ఏర్పాటు చేశారు.ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ జ్యోతి ప్రజ్వలన చేసి చదరంగం పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో పట్టణానికి చెందిన యూనిక్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ 10వ తరగతి విద్యార్థి శివ అత్యుత్తమ ప్రతిభ కనబర్చి బహుమతి పొందాడు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ నరేందర్ విద్యార్థిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.యూనిక్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ నరేందర్ మాట్లాడుతూ.. చదువుతో పాటు క్రీడలలో ప్రతిభ చూపడం ప్రతి విద్యార్థి సమగ్ర అభివృద్ధికి ఎంతో కీలకం. మా విద్యార్థి శివ చెస్ పోటీలలో సాధించిన విజయం మా పాఠశాల గౌరవాన్ని మరింత పెంచింది. మా పాఠశాల సంప్రదాయంగా క్రమశిక్షణ, విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తోంది. 21 స్కిల్స్ ఆధారంగా విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం, క్రీడా ప్రోత్సాహం, నైపుణ్య అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఉపాధ్యాయులు, కరాటే మాస్టర్ అహ్మద్ ఖాన్, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సర్పంచ్‌లు గ్రామ అభివృద్దే లక్ష్యంగా పనిచేయాలి వారికీ నా వంతు సహాయం అందిస్తాను

**● ఉమెంతాల్,విశ్వనాధ్ పూర్,టేకులపల్లి గ్రామాల సర్పంచ్ ఉప సర్పంచ్లకు సన్మానం ● సన్మానించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**






**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్ 15:** నూతనంగా ఎన్నికైన సర్పంచులు గ్రామాల అభివృద్దే ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని ప్రజల మౌలిక సదుపాయాల ఏర్పాటులో ముం దుండాలని,మీకు తోడుగా నాసహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు.కొందుర్గు మండలంలోని పలుగ్రామాల నుండి నూతనంగా ఎన్నికైన సర్పంచులు ఉమెంతాల్ సర్పంచ్ జ్యోతి శ్రీనివాసరెడ్డి,విశ్వనాథ్ పూర్ సర్పంచ్ శ్రీలత రాములు,ఉప సర్పంచ్ రాజ నరసింహారెడ్డి,టేకులపల్లి గ్రామ సర్పంచ్ పత్తి శ్రీశైలం,ఉప సర్పంచ్ తెలుగు నర్సమ్మ,బీఆర్ఎస్ నాయకులకు కార్యకర్తలకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## షాద్ నగర్ కాంగ్రెస్ పార్టీ క్రిస్టియన్ మైనార్టీ కో ఆర్డినేటర్‌గా రవితేజ (చిన్న)

**- నియామక పత్రం అందజేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్ 15:** షాద్ నగర్ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు రవితేజ (చిన్న) కాంగ్రెస్ పార్టీ క్రిస్టియన్ మైనార్టీ షాద్ నగర్ నియోజక వర్గం కో ఆర్డినేటర్ గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. నాకు పదవి వచ్చేందుకు కృషి చేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్, కాంగ్రెస్ పార్టీ క్రిస్టియన్ మైనార్టీ చైర్మెన్ దీపక్ జాన్ కు రవితేజ (చిన్న) కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ నేతలు చల్ల శ్రీకాంత్ రెడ్డి, గుండత్రి బాలరాజు గౌడ్, ఇబ్రహీం, కమ్మదనం నవీన్ కుమార్, జాంగారి రవి మహబూబ్, లయక్ బాయ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో గ్రామ పంచాయతీ ఎన్నికలు

**చంగములు పోలీస్ స్టేషన్ ఎస్సై భరత్ కుమార్ రెడ్డి**

**ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే ఉపేక్షించం**

**డబ్బు-మద్యం పంపిణీ చేస్తే చర్యలు తప్పవు**





**తొలి అక్షరం/పూడూర్,డిసెంబర్ 15:** పూడూర్ మండలంలో గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని, ఎలాంటి ఒత్తిళ్లు, బెదిరింపులు లేకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రజలు ఎన్నికల నియమాలని అనుసరిస్తూ తగిన జాగ్రత్తలు పాటించాలని చంగముల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ భరత్ కుమార్ రెడ్డి, సూచించారు. గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎస్సై మాట్లాడుతూ.. ఎన్నికల రోజున ఎలాంటి వర్గం లేదా వ్యక్తుల ఒత్తిడికి లొంగవద్దని సూచించారు. అమాయక ఓటర్లను ప్రభావితం చేసే ప్రయత్నాలు డబ్బు-మద్యం, పంపిణీలు, గుంపులుగా తిరుగుతూ ఉద్రిక్తతలు రేపే చర్యలు గమనించిన వెంటనే సంబంధితులపై కేసులు నమోదు చేస్తామని ఎస్సై భరత్ కుమార్, స్పష్టం చేశారు.

## నేడు షాద్ నగర్‌లో అయ్యప్పస్వామి మహాపడి పూజ

**- బగ్గీకి వేలం పాట..**

**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్ 15:** మణికంఠ స్వామి చిత్రపటం తో మహా పూజ ఊరేగింపు కార్యక్రమానికి సంబంధించి బగ్గీ వేలం పాటను గురు స్వామి శ్రీ శ్రీ గిరీష్ సతీషన్ నాయర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ వేలం పాటలో పుట్నాల సాయికుమార్, మల్లిపెద్ది వివేక్ గార్లు రూ.28000 వేలకు వేలంపాటలో దక్కించుకున్నారు.పెద్ద ఎత్తున జరగనున్న ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావాలని శ్రీ శివ మారుతి అయ్యప్ప మందిరం ఆలయ ఆలయ కమిటీ నిర్వాహకులు మరియు అయ్యప్ప సేవా సమితి సభ్యులు కోరనైనది.




## నూతనంగా ఎన్నికైన మాజీ సర్పంచ్ నకరికంటి ప్రసన్న రాబర్ట్, వార్డ్ మెంబర్లకు ఘన సత్కారం.. మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు



**తొలి అక్షరం/మాడుగులపల్లి/డిసెంబర్ /15:** రెండవ విడత స్థానిక ఎన్నికలలో మాడుగులపల్లి మండలం లోని కుక్కడం బిఆర్ఎస్ సర్పంచ్ నకిరేకంటి ప్రసన్న రాబర్ట్. కాంగ్రెస్ అభ్యర్థి పై 232 ఓట్ల మెజారిటీ తో గెలుపొందిన సర్పంచ్, వార్డు సభ్యులు మౌనిక, మధులత, మహేందర్, భవాని, మస్తాన్ ఏడుకొండలు లను,విజయ ఢంకా మోగించిన సందర్భంగా,వారిని మిర్యాలగూడ బిఆర్ఎస్ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు, యువనాయకులు నల్లమోతు సిద్దార్థ, శాలువాతో సన్మానించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, మాజీ సర్పంచ్ అలుగుబెల్లి గోవింద్ రెడ్డి పార్టీ ముఖ్య కార్యకర్తలు తదితరులున్నారు.

## గోగువానిగూడెం గ్రామ అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తా: మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు

### - సర్పంచ్‌గా గెలిచిన కొండ అరుణ- సోమయ్యకు ఘన సన్మానం




**తొలి అక్షరం/మిర్యాలగూడ/డిసెంబర్ 15:** రెండో విడత జరిగిన జరిగిన స్థానిక సంస్థ ఎన్నికల్లో గోగువాని గూడెం గ్రామంలో సిపిఎం, టిడిపి బలపరిచిన అభ్యర్థి కొండ అరుణ– సోమయ్యను మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు పార్టీ ఆఫీసులో సర్పంచిని ఉప సర్పంచ్లను, వార్డు మెంబర్లను ఘనంగా సన్మానించారు. గోగు వారి గూడెం గ్రామానికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. సంక్రాంతి లక్ష్మారావు,ఊట్ల మల్లయ్య ఆధ్వర్యంలో గెలవడం సంతోషం అన్నారు. సంక్రాతి శ్రీనివాసరావు,మైలపల్లి వెంకటేశ్వర్లు, లేళ్ళ రామారావు అయినంపూడి నరసింహారావు , ఊట్ల సైదారావు, బండ్ల పాపయ్య, మేకల రఘు,బందనకంటి మదనా చారీ,మాజీ ఉప సర్పంచ్ కొండసతీష్,నామ అశోక్, బండ్లఅనిల్, బండ్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు

## ఏనుగు రాములు మరణం బాధాకరం

**- ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి**



**తొలి అక్షరం/ఖమ్మం, డిసెంబర్ 15:** ఏనుగు రాములు మరణం బాధాకరమని ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి అన్నారు. ఖమ్మం నగరంలోని నాలుగవ తరగతి ఉద్యోగులకాలనీ (కరుణగిరి) ప్రాంతంలో నివాసముంటున్న ఏనుగు మహేష్ తండ్రి ఏనుగు రాములు అనారోగ్యంతో ఆదివారం ఉదయం మరణించారు. మరణవార్త తెలిసిన ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి సోమవారం వారి ఇంటి వద్దకు వెళ్లి ఇంటి పెద్దదిక్కును కోల్పోయి శోకసముద్రంలో ఉన్న ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. రాములు మరణవార్త చాలా బాధాకరమని తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కలిపిస్తూ మృతుని పార్థీవ దేహంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళు లర్పించారు. నివాళులర్పించిన వారిలో ఐ.ఎన్. టి.యు.సి ఆటో యూనియన్ పార్లమెంటరీ అధ్యక్షులు పాల్వంచ కృష్ణ, నగర ప్రధాన కార్యదర్శి కొంగరి సంఘయ్య, ఏనుగు మహేష్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియచేసారు.

## ప్రమాణస్వీకారానికి ముందే అభివృద్ధి బాటలో అడుగులు! ఉప సర్పంచ్ ఉపేందర్ గౌడ్

**కంట మహేశ్వర స్వామి ఆలయం వద్ద బోరునాయకత్వానికి నిలువెత్తు నిదర్శనం**

**గ్రామాభివృద్ధే లక్ష్యంగా ఉపసర్పంచ్ పెరుమాళ్ళ ఉపేందర్ గౌడ్ కార్యాచరణ**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ డిసెంబర్ 15:** నెల్లికుదురు మండల కేంద్రంలోని నేనాలా గ్రామంలో ఇటీవల ముగిసిన స్థానిక ఎన్నికలకు పట్టుమని మూడు రోజులు కూడా గడవకముందే అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి. గ్రామ ప్రజల తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని కంట మహేశ్వర స్వామి ఆలయం సమీపంలో ఉపసర్పంచ్ పెరుమాళ్ళ ఉపేందర్ గౌడ్ ఆధ్వర్యంలో బోరు వేయించడం విశేషంగా నిలిచింది. ఇంకా అధికారికంగా ప్రమాణస్వీకారం కూడా చేయకముందే ప్రజల అవసరాలే ప్రాధాన్యంగా ముందుకు సాగుతున్న తీరు గ్రామంలో హర్షాతిరేకాలను వ్యక్తం చేసింది. ఎన్నికలు ముగిసిన వెంటనే అభివృద్ధి బాటలో అడుగులు వేస్తూ మాటలకన్నా పనితోనే నాయకత్వాన్ని చాటుతున్న ఉపసర్పంచ్ ఉపేందర్ గౌడ్, గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని స్పష్టమైన సంకేతాలు ఇచ్చారు. ఈ చర్య నేనాలా గ్రామం అభివృద్ధి దిశగా వేగంగా ప్రయాణించబోతోందన్న ఆశలను ప్రజల్లో మరింత బలపరిచింది.

## పనులు చేయాలంటే అధికార పార్టీలో లేకున్నా చేసుకోవచ్చు

- కేసీఆర్ అభివృద్ధి చూసి బీఆర్ఎస్ లో చేరుతున్నాం.
- కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్ లోకి చేరికలు
- ప్రజల మనసులు గెలిచిన పార్టీ బీఆర్ఎస్
- మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్
- ఎలికట్ట గ్రామం నుండి బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నాయకులు






**తొలి అక్షరం/ఫరూక్ నగర్,డిసెంబర్ 15:** గ్రామంలో అభివృద్ధి పనులు చేయాలంటే అధికార పార్టీలో ఉండాల్సిన అవసరం లేదని,గ్రామానికి కావాల్సిన నిధులను తెచ్చుకునే ధైర్యం ఉంటే చాలని తద్వారా అభివృద్ధి అభివృద్ధి చేసుకోచ్చని అన్నారు మాజి ఎమ్మెల్యే అంజయ్య యాదవ్..ఇటీవల గెలిచిన సర్పంచ్ అభ్యర్థులు కాంగ్రెస్ నుండి ఫరూఖ్ నగర్ మండలం ఎలికట్ట గ్రామ కాంగ్రెస్ నాయకులు భవాని మాత ఆలయ చైర్మన్ ముత్యాల రాజు, హనుమాన్ గుడి చైర్మన్ నారం దినేష్ రెడ్డి, వార్డు సభ్యులు సులోచన, కళమ్మ, కవిత, మాజీ వార్డు సభ్యులు శ్రీ పాద రెడ్డి తదితరులు మాజీ ఎంపీపీ బెంది శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో మాజి ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ సమక్షంలో చేరడం జరిగింది...వారికి మాజీ ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ,,,ప్రజలు బీఆర్ఎస్ పాలనను కోరుకుంటున్నారని అన్నారు.ఈ రెండేళ్ళ కాలంలో కాంగ్రెస్ పార్టీ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని.మొన్న జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కూడా పల్లెల్లో గులాబీ పార్టీకి మంచి ఆదనరణ లభించిందని అన్నారు.పార్టీలో చేరివారికి శుభాకాంక్షలు తెలియాయజేసి,పార్టీ శ్రేయస్సుకోసం కృషిచేయాలని సూచించారు.పార్టీలో చేరిన వారిలో భవాని మాత ఆలయ చైర్మన్ ముత్యాల రాజు, హనుమాన్ గుడి చైర్మన్ నారం దినేష్ రెడ్డి, వార్డు సభ్యులు సులోచన, కళమ్మ, కవిత, మాజీ వార్డు సభ్యులు శ్రీ పాద రెడ్డి, కార్తీక్ రెడ్డి, శ్రీకాంత్ గౌడ్, వెంకటేష్ గౌడ్, అమృత, కృపాద్ రెడ్డి, సుభాష్ గౌడ్, సురేష్ యాదవ్, వెంకటేష్, లోకేష్, చెన్నయ్య, సీమ కుమార్, పిట్టల రాజు, శివ, పిట్టల శ్రీను, జంగం రాజేష్, సూర్య, శ్రీకాంత్, సురేందర్ రెడ్డి, శశికాంత్ రెడ్డి, రాకేష్, రంగయ్య, రమేష్, బోనెష్ తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్,మాజీ వైస్ చైర్మన్ నటరాజ్, మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సాయిప్రసాద్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజుల కొత్తపల్లిలో బిఆర్ఎస్ జయఢంకా - ప్రజల తీర్పుతో ఘన విజయం

- బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు మధుకర్ కృతజ్ఞతల స్వరం
- ప్రజల ఆశీర్వాదమే మా బలం - అభివృద్ధే మా లక్ష్యం



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ డిసెంబర్ 15:** నెల్లికుదురు మండల కేంద్రంలోని రాజుల కొత్తపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఘన విజయాన్ని నమోదు చేసింది. ఈ సందర్భంగా గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మధుకర్ మాట్లాడుతూ, పార్టీ అభ్యర్థి జనార్ధన్ రెడ్డిని అపూర్వమైన మెజార్టీతో గెలిపించిన గ్రామ ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ ప్రజలు పార్టీపై ఉంచిన నమ్మకం, నాయకత్వంపై చూపిన విశ్వాసం ఈ విజయానికి బలమైన పునాది అయ్యిందని ఆయన అన్నారు.ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగంగా అమలు చేస్తామని, గ్రామ సమస్యల పరిష్కారంలో రాజీ లేకుండా ముందుకు సాగుతామని మధుకర్ స్పష్టం చేశారు. జనార్దన్ రెడ్డి నాయకత్వంలో రాజుల కొత్తపల్లి గ్రామం అభివృద్ధి బాటలో మరింత ముందుకు సాగుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రజల సహకారంతో బిఆర్ఎస్ పార్టీ ప్రజాసేవలో ఎప్పటికీ ముందుంటుందని ఆయన పేర్కొన్నారు.

## పల్లెను గెలిచారు.. ప్రగతిని గెలవండి..

- కొత్త సర్పంచులకు "ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్" దిశా నిర్దేశం
- నిరంతరం ప్రజల్లోనే నిలవండి..
- ఆదర్శవంతంగా పనిచేయండి..
- కాంగ్రెస్ సర్పంచులు అంటే కష్టపడే వారని నిరూపించండి..
- నూతనంగా ఎన్నికైన సర్పంచులతో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..
- ఎమ్మెల్యేను కలిసిన కొందుర్గు, ఫరూక్ నగర్ మండలాల సర్పంచులు తదితర నాయకులు






**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్ 15:** కాంగ్రెస్ పార్టీకి ఉన్న గుర్తింపు కావచ్చు.. స్వతహాగా ప్రజల్లో మీకు ఉన్న ఆదరణ కావచ్చు.. పల్లెలను గెలిచారు.. ఇక భవిష్యత్తులో ప్రగతిని గెలవండి.. మీ గ్రామాలను అభివృద్ధి చేసుకునేందుకు నిరంతరం శ్రమించండి.. నిత్యం ప్రజల్లో ఉండండి.. అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నూతనంగా ఎన్నికైన సర్పంచులకు దిశా నిర్దేశం చేస్తున్నారు. సుమారు స్థానిక ఎమ్మెల్యే స్వగృహంలో కొందుర్గు మండలము తంగేడి పల్లి సర్పంచ్ చందన గోవర్ధన్ గౌడ్, వెంకిర్యాల సర్పంచ్ యాదమ్మ జంగయ్య, ఆగిరాల సర్పంచ్ ఏ. శేఖర్ రెడ్డి, వెంకిర్యాల సర్పంచ్ మోట్కూరి యాదమ్మ, ఫరూక్ నగర్ మండలం గిరాయి గుట్ట తండా సర్పంచ్ పాత్లావత్ కృష్ణవేణి స్థానిక ఎమ్మెల్యేను ఆయన స్వగృహంలో కలుసుకున్నారు. ఆయనకు పూలమాలలు వేసి కృతజ్ఞతలు తెలుపగా, ఎమ్మెల్యే కూడా వారిని శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ సర్పంచులు ఆదర్శవంతంగా గ్రామాల్లో పాలన చేసి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. నిరంతరం ప్రజల కోసం కష్టపడే మనస్తత్వాన్ని అలవాటు చేసుకుంటే భవిష్యత్తులో అపజయం ఉండదని ఈ సందర్భంగా వారికి సూచించారు. కాంగ్రెస్ పార్టీ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి చిత్తశుద్ధితో ఉందని, ఇప్పటికే పలు రహదారులు, వంతెనలు, భవనాలు గ్రామాలకు మంజూరు చేసిందని గుర్తు చేశారు. భవిష్యత్తులో కూడా గ్రామపంచాయతీలకు సమృద్ధిగా నిధులు ఇచ్చి పల్లెలను అభివృద్ధి పథంలో నడపాలి అన్న ఆలోచనతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని తెలిపారు. సర్పంచులు గ్రామాలకే పరిమితమై ఎప్పటికప్పుడు అక్కడి సమస్యలు తెలుసుకుని తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. పార్టీలకు అతీతంగా గ్రామాలను అభివృద్ధి చేసేందుకు అంకితభావంతో కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన అన్నారు. పార్టీ నేతలు, కార్యకర్తలు, వార్డు సభ్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆధ్యాత్మికత ద్వారానే విశ్వ చైతన్యం సాధ్యం..

**ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు**

**షాద్ నగర్ నియోజక వర్గంలోని కన్హా శాంతి వనంలో చంద్రబాబు పర్యటన**





**తొలి అక్షరం/షాద్ నగర్, డిసెంబర్ 15:** ఆధ్యాత్మికత ద్వారానే విశ్వ చైతన్యం సాధ్యమవుతుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. సోమవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ నందిగామ మండల శివారులోని కన్హా శాంతివన ఆశ్రమాన్ని సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా కన్హా శాంతి వనం నిర్వాహకులు, శ్రీరామ చంద్ర మిషన్ ప్రెసిడెంట్ దాజీతో సమావేశమయ్యారు. శాంతి వనంలో ప్రపంచంలోనే అతిపెద్ద ధ్యాన కేంద్రం ఉంది. అలాగే వెల్‌నెస్ సెంటర్, యోగా చేసుకునేందుకు సౌకర్యం, హార్ట్‌ఫుల్‌నెస్ ఇంటర్నేషనల్ స్కూల్, పుల్లెల గోపీచంద్ స్టేడియం వంటివి ఉన్నాయి. వీటిని దాజీతో కలిసి సీఎం చంద్రబాబు సందర్శించారు. అలాగే శాంతివనంలో జరుగుతోన్న శాస్త్రీయ, వృక్షశాస్త్ర పరిశోధనల గురించి ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. శాంతి వనంలో చేపడుతున్న జీవ వైవిధ్యం, పర్యావరణ కార్యక్రమాలను వీక్షిస్తూ సీఎం చంద్రబాబు రెయిన్‌ఫారెస్ట్‌ను సందర్శించారు.రెయిన్ ఫారెస్ట్ రూపకల్పన, దానికి ఉన్న ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను సీఎంకు దాజీ వివరించారు. అలాగే ధ్యాన మందిరం వెలుపల ఉన్న వర్షపు నీటి సంరక్షణ ప్రాంతమైన బాబూజీ వనాన్ని సీఎం సందర్శించారు. హార్ట్‌ఫుల్‌నెస్ గోపీచంద్ ఇంటర్నేషనల్ ట్రైనింగ్ అకాడమీని, ప్రపంచ స్థాయి శిక్షణా కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ...కన్హా శాంతి వనంలో ఆధ్యాత్మికత ఉట్టిపడే వాతావరణం ఉందన్నారు. విద్యా రంగంలో కొత్త ప్రమాణాలు పాటిస్తూ.. హార్ట్‌ఫుల్‌నెస్ ఇంటర్నేషనల్ స్కూల్ చేపడుతున్న కార్యక్రమాలు బాగున్నాయన్నారు. కన్హా శాంతి వనం స్వర్గాన్ని తలపించేలా ఉందని, పర్యావరణాన్ని కాపాడుతూ శాంతి వనాన్ని తీర్చిదిద్దిన తీరు అద్భుతమని వ్యాఖ్యానించారు. రేపటి తరం నాయకులను తీర్చిదిద్దేలా హార్ట్‌ఫుల్‌నెస్ ఇంటర్నేషనల్ స్కూల్ నడుపుతున్నారని సీఎం ప్రశంసించారు. ఏపీ ముఖ్యమంత్రి శాంతివనాన్ని సందర్శించడం సంతోషాన్నిస్తోందని శ్రీరామ చంద్ర మిషన్ ప్రెసిడెంట్ దాజీ అన్నారు. అలాగే విద్య, ఆరోగ్య సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ వంటి రంగాల్లో సేవలను అందిస్తున్నామని దాజీ తెలిపారు.



# ఒక వార్డ్ మెంబర్‌గా కూడా లేని నన్ను ఈరోజు అంతారం గ్రామ సర్పంచ్‌గా గెలిపించారు

**నా గెలుపుకు కారమైన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు**

**ముఖ్యంగా గ్రామ యువత నా వెన్నంటే ఉండి నా గెలుపుకు దోహదం చేశారు**

**హైవే నుండి కక్కులూరు గ్రామానికి బీటీ రోడ్డు మంజూరయింది త్వరలో పనులు పూర్తవుతాయి**

**ఒక మంచి నాయకున్ని సర్పంచ్‌గా ఎన్నుకుంటే గ్రామం అభివృద్ధి బాటలో పయనిస్తుంది**


**అంతారం గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన ఈగ ప్రభాకర్ రెడ్డి**





**తొలి అక్షరం/షాబాద్, డిసెంబర్ 15:** రెండవ విడత పంచాయతీ ఎన్నికల్లో రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం అంతారం గ్రామ సర్పంచ్ గా ఈగ ప్రభాకర్ రెడ్డి భారీ మెజారిటీతో గెలుపొందారు.తన గెలుపుకు కృషి చేసిన అంతారం గ్రామ ప్రజలకు ముఖ్యంగా యువతకు తన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఆయన గెలుపును పురస్కరించుకొని మీడియాతో మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో కొనసాగింది కానీ అంతారం గ్రామంలో ఎక్కడ అభివృద్ధి జరగలేదని అంతారం గ్రామానికి ఇప్పటివరకు రోడ్డు సరిగా లేదని 10 సంవత్సరాలలో రేషన్ కార్డులు పెన్షన్లు అన్న ఊసే లేదని కనీసం గ్రామపంచాయతీకి ఒక పక్క భవనం అనేది లేదు అక్కడే పాల సేకరణ కేంద్రం అక్కడే గుడి అందువల్ల గ్రామస్తులకు చాలా ఇబ్బందికరమైన పరిస్థితి ఏర్పడింది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తోంది. మా గ్రామంలో చాలా సమస్యలు ఉన్నాయి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను సర్పంచ్ గా గెలిపించుకోండి. గ్రామంలో అభివృద్ధి అనేది నేను చూసుకుంటా అని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చినట్లు తెలిపారు. గ్రామానికి ఒక మంచి నాయకున్ని ఎన్నుకుంటే గ్రామం అభివృద్ధి చెందుతుందని రేవంత్ రెడ్డి పదేపదే చెప్పినట్లు గుర్తు చేశారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం మంచి ఊపు మీద ఉంది తప్పకుండా పదేళ్లు అధికారంలో ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ స్కీములు ప్రతి ఒక్కరికి మేలు చేస్తున్నాయని. ముఖ్యంగా మహిళలకు ఉచిత బస్ ప్రయాణం అనే పథకం మహిళలు రాష్ట్రంలో ఎక్కడ తిరగడానికైనా అవకాశం కల్పించారని అలాగే ఉచిత కరెంటు పథకం ద్వారా పేదలు లబ్ధి పొందుతున్నారని. ముఖ్యంగా సన్నబియ్యాన్ని అందిస్తూ పేదల ఆకలి తీరుస్తున్నారని ఇంకా అర్హులైన ప్రతి లబ్ధిదారునికి కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయించడం జరుగుతుందని. ఇప్పటివరకు 20 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయించడం జరిగిందని, అలాగే హైవే నుంచి కక్కులూరు గ్రామానికి బీటీ రోడ్డు మంజూరు చేయించడం జరిగిందని ఆ పనులు కూడా వారం పది రోజుల్లో అమలయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. గ్రామ అభివృద్ధిలో ఎక్కడ రాజీ పడకుండా అందరి సహకారంతో అభివృద్ధి చేసుకుందామని ఇంకా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందించే విధంగా కార్యాచరణ మొదలు పెడతామని అన్నారు. పదేళ్లుగా బిఆర్ఎస్ ప్రభుత్వం బంగారు తెలంగాణ అంటూ ఊదరగొట్టిందని ఎక్కడ చూసినా గ్రామంలో గుడిసెలు పెంకుటిల్లులే దర్శనమిస్తున్నాయని అన్నారు. అభివృద్ధి అనేది ఎక్కడ గ్రామంలో కనిపించడం లేదని దుయ్యబట్టారు. చివరగా మాట్లాడుతూ నా ఈ గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి నన్ను గెలిపించిన అంతారం గ్రామ ప్రజలకు మరొకసారి అభినందనలు తెలియజేస్తూ అంతారం గ్రామానికి కావలసిన అభివృద్ధి కార్యక్రమాలను అలాగే ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, సిసి రోడ్లు, ప్రభుత్వ కార్యాలయాలు త్వరితగతన పూర్తి చేసుకుందామని అభివృద్ధిలో గ్రామాన్ని పరుగులు పెట్టిద్దామని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఈగ ప్రభాకర్ రెడ్డి,ఉప సర్పంచి రజిని మహేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈగ రఘురామ్ రెడ్డి, ఈగ మాల రెడ్డి,కీరణ్, వేంకటయ్య, జనార్ధన్, పవన్, తదితర గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఎర్రబెల్లి గూడెం రూ 2.9 కోట్ల స్వర్గ నిర్మాణం... మాజీ ఎంపీటీసీ అనిల్ జీవితానికి నరకం!









**'నేను కుంగిపోలేదు గ్రామానికే అంకితం' ఓటమి తర్వాత కూడా స్థైర్యం కోల్పోని మాజీ ఎంపీటీసీ బత్తిని అనిల్ హృదయ గాథ**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ డిసెంబర్ 15:** ఇది ఒక రాజకీయ నివేదిక కాదు ఇది ఒక నిప్పులాంటి నిజాయితీపరుడి ఆత్మ సమర్పణ గాథ ఎర్రబెల్లిగూడెం గ్రామాన్ని అభివృద్ధిలో శిఖరాగ్రానికి చేర్చిన మాజీ ఎంపీటీసీ బత్తిని అనిల్ జీవితంలో జరిగిన విషాదం ఇది ఆయన త్యాగానికి సమాజం ఇచ్చిన విచిత్రమైన తీర్పు ఇది అనిల్ సేవ వెనుక బలమైన మూలాలు ఉన్నాయి తండ్రి బత్తిని సమ్మయ్య మాజీ మంత్రి యతరాజరావు ప్రియ శిష్యుడిగా నిజాయితీని అందించగా అనిల్ గురువు సుధాకర్ రావు గారి ప్రజలే దేవుళ్లు అనే నిత్య సందేశాన్ని తన జీవిత ఆరాధనగా మార్చుకున్నాడు మాజీ ఎమ్మెల్యేలు బానోత్ శంకర్ నాయక్ మరియు సీతా మహాలక్ష్మి అనిల్‌ను సొంత కొడుకులా ఆదరించి రాజకీయంగా ప్రోత్సహించారు ఈ ఆదరణ అనిల్ నిస్వార్థ సేవకు మరింత బలాన్ని ఇచ్చింది అనిల్ తన నిబద్ధతను నిరూపించుకోవడానికి రూ 2 9 కోట్ల అపూర్వమైన అభివృద్ధి పనులకు ఏకంగా తన కష్టార్జితాన్ని కన్న తల్లి బంగారాన్ని ఉన్న ఆస్తిని సైతం ధారపోశాడు అభివృద్ధి ఆగిపోకూడదనే ఉద్దేశంతో తన సర్వస్వాన్ని ప్రజల కోసం బలి ఇచ్చాడుఈ త్యాగం అనిల్‌ను లక్షల అప్పుల్లోకి నెట్టింది దాని ఫలితంగా ఆయనకు సొంత ఇల్లు లేకుండా పోయింది అప్పుల వేదన మానసిక ఒత్తిడిని భరించలేక ఆ దుఃఖంలో అనిల్ కన్న తల్లి కన్నుమూసింది అయినా అనిల్ ఏనాడూ పశ్చాత్తాప పడలేదు నేను ప్రజల కోసమే చేశాను నా కోసం కాదు అనే స్థైర్యంతో నిలబడ్డాడుఆయన చేసిన సేవలు అపారం రామాంజపురం బతుకమ్మ గ్రౌండ్‌ను సొంత ఖర్చుతో నిర్మించడం గ్రామంలో కరెంటు పోల్స్ శాశ్వతంగా ఏర్పాటు చేయడం నెల్లికుదురులో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని సొంత ఖర్చులతో ప్రతిష్ఠించడం నిరుపేదలకు నిత్యం ఆర్థిక సహాయం అందించడం వంటివి ఆయన త్యాగానికి నిదర్శనాలు **ఎర్రబెల్లిగూడెం నా ఇల్లే:** అంతటి త్యాగం చేసినా స్థానిక ఎన్నికల్లో అనిల్ భార్య ఓటమి పాలు కావడం సమాజం ఇచ్చిన తీర్పు అయినా అనిల్ స్థైర్యం చెక్కుచెదరలేదు ఓటమి తర్వాత కూడా ఆయన గుండె నిబ్బరంతో చేసిన ప్రకటన ఇది ఓడిపోయినా సరే నేను కుంగిపోలేదు నా జీవితం మొత్తం ఎర్రబెల్లి గ్రామానికే అంకితం గ్రామ అభివృద్ధి నా అభివృద్ధి ఈ గ్రామంలో ఏ చిన్న సమస్య వచ్చినా నేనుంటాను ఎర్రబెల్లిగూడెం నా సొంత ఇల్లే అని ప్రకటించడం ఆయన నిబద్ధతకు నిలువెత్తు సాక్ష్యం




# ఎన్నికల విధులకు గైర్హాజరు అయితే కఠిన చర్యలు ఉంటాయి

**మూడవ విడత ప్రక్రియను పరిశీలించిన అబ్జర్వర్ ప్రశాంత్ జీవన్ పాటిల్,కలెక్టర్ సి.నారాయణ రెడ్డి.**



**తొలి అక్షరం/రంగారెడ్డి,డిసెంబర్ 15:** ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా సోమవారం పోలింగ్ సిబ్బందిని నియమించుట కొరకై మూడవ విడతలో మూడవ ర్యాండమైజెషన్ ప్రక్రియను జనరల్ అబ్జర్వర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ మరియు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సమక్షంలో పూర్తి చేశారు..సోమవారం జనరల్ అబ్జర్వర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ మరియు జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ సి.నారాయణ రెడ్డి నేతృత్వంలో జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ మూడవ విడతలో మూడవ ర్యాండమైజెషన్ ప్రక్రియను నిర్వహించారు.జిల్లాలో నిర్వహించే మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి మండలాల వారీగా ఎన్నికల విధులు నిర్వర్తించే4977 ప్రిసైడింగ్,అధికారులను,ఇతర అధికారులతో కూడిన బృందాలనుర్యాండమైజెషన్ ద్వారా కేటాయించారు.వీరికి ఇప్పటికే మొదటి మరియు 2 వ విడత శిక్షణను ఎంపిక చేసిన వివిధ కేంద్రాలలో మాస్టర్ ట్రైనర్స్ చే పోలింగ్ నిర్వహణపై శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందని కలెక్టర్ అన్నారు.మూడవ విడతమండలాలలో పోలింగ్ సిబ్బందికి 16-12-2025న వారికి కేటాయించిన మండలకేంద్రాలలో మూడవ విడత శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని,శిక్షణ అనంతరం వారికి ఎన్నికల సామగ్రి,పోలింగ్ మెటీరియల్ పంపిణీ చేసి వారిని ప్రత్యేక వాహనంలో పోలీస్ రక్షణ తో పోలింగ్ కేంద్రాలకు తరలించడం జరుగుతుందన్నారు.ఎవరైనా ఎన్నికల విధులకు గైర్హాజరు అయినట్లయితే ఎన్నికల నిబంధనలను అనుసరించి కఠినచర్యలు తీసుకోబడుతాయని అని కలెక్టర్ హెచ్చరించారు.మొదటి విడత,రెండవ విడతలలో 125 మందికి పైగా పోలింగ్ సిబ్బంది విధులకు గైర్హాజరు అయినారని,ఇంకొంత మంది సిబ్బంది విధులకు హాజరై రిజిస్టర్ లో సంతకాలు చేసి ఎన్నికల విధులకు హాజరు కాకుండా ఎంపీడీఓ లకు సహకరించలేదని,వీరందరి పై కఠినంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.మూడవ విడతలో కూడా ఎవరైనా గైర్హాజరైనా,హాజరు అయి ఎన్నికల విధుల్లో పాల్గొనకుండా ఉంటే సస్పెండ్ చేస్తామని కలెక్టర్ తెలిపారు.ఈ ర్యాండమైజేషన్ ప్రక్రియలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్(లోకల్ బాడీస్) డీపిఓ సురేష్ మోహన్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



## ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు కొరకు ప్రాణాలర్పించిన మహాపురుషుడు అమరజీవి పొట్టి శ్రీరాములు




**తొలి అక్షరం/వేంపల్లె డిసెంబర్ 15:-** ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు కొరకు ఆమరణ నిరాహారదీక్ష చేసి, ప్రాణాలర్పించి అమరజీవి అయిన మహాపురుషుడు పొట్టి శ్రీరాములు అని వేంపల్లె అవోపా అధ్యక్షులు బైరిశెట్టి వెంకట సునీల్ కుమార్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తోటంశెట్టి చంద్రశేఖర్ లు పేర్కొన్నారు.వేంపల్లెలో ఆర్యవైశ్య అఫీసియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (అవోపా) ఆధ్వర్యంలో సోమవారం అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా అమ్మవారిశాలలో అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. పొట్టి శ్రీరాములు చేసిన ప్రాణత్యాగం మరియు ఆయన సేవలను వారు కొనియాడారు. దాతల సహకారంతో పేదలకు దుప్పట్ల వితరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దాతలు మరియు అవోపా కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛత, అసాక్షరత, సేవ ఎన్ఎస్ఎస్ మార్గదర్శకం




**తొలి అక్షరం/కడప డిసెంబర్ 15:-** నగర పరిధిలోని పులివెందుల రోడ్డు లో వెలసిన కందుల ఓబులరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల అధ్వర్యమ్లో 08 నుండి 14 వరకు ప్రకాశం పల్లి, కోపర్తి పంచాయతీ పరిధిలో నిర్వహించిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం విజయవంతంగా ముగిసింది. ఈ శిబిరంలో విద్యార్థులు అసాక్షరత, నిరుద్యోగం, స్వచ్ఛ భారత్ వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి సమాజానికి సేవలందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ శ్రీమతి ఎస్. లిఖితా రెడ్డి , ప్రిన్సిపాల్ డా. సిద్దేశ్వర రావు , వివిధ విభాగాధిపతులు మధు, మురళి, రమేష్, చంద్రకళ, ప్రసన్న , ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ తులసీ కృష్ణ . అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు.

## జాతీయ స్థాయి హ్యాండ్బాల్ పోటీలకు ఎంపిక...




**తొలి అక్షరం/కడప డిసెంబర్ 15:-** కడప నగర పరిధిలోని కందుల ఓబులరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థి జాతీయ స్థాయి హ్యాండ్బాల్ పోటీలకు ఎంపిక చేయబడింది. పులివెందుల జేఎన్టీయూలో జరిగిన జాతీయ స్థాయి హ్యాండ్బాల్ ఎంపిక పోటీల్లో తమ కళాశాలకు చెందిన విద్యార్థి ఎస్. సరస్వతి యూనివర్సిటీ జట్టుకు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ డా.సిద్దేశ్వర రావు పేర్కొన్నారు. వీరు వచ్చే ఏడాది జనవరిలో వేలూరులో జరిగే జాతీయ స్థాయి సౌత్ జోన్ హ్యాండ్బాల్ పోటీల్లో పాల్గొంటారని వివరించారు. అనంతరం ఎంపికైన సరస్వతిని కరస్పాండెంట్ శ్రీమతి ఎస్. లిఖితా రెడ్డి, ప్రిన్సిపాల్ డా.సిద్దేశ్వర రావు, వివిధ విభాగాధిపతులు మధు,మురళి, రమేష్,చంద్రకళ ,ప్రసన్న, పి డి వెంకట కృష్ణ ,అధ్యాపకులు అభినందించారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) డిసెంబర్ 15:** లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు లయన్ డాక్టర్ సూర్నం రామ నరసయ్య అధ్యక్షతన సోమవారం పలుసేవ కార్యక్రమాలను చేపట్టారు.శ్రీ భాగ్యలక్ష్మి కాటన్ మిల్ మురిపిరాల నందు రైతులు, డ్రైవర్లకు అన్న ప్రసాద వితరణ, చలికి ఇబ్బంది పడకుండా 30 మంది హమాలీ వర్కర్లకు బ్లాంకెట్లు,రైతులు,డ్రైవర్లకు జ్యూట్ బ్యాగులు,హమాలీ వర్కర్లకు టీ షర్ట్ లు, మహిళలకు చీరలను పంపిణీ చేశారు. హైదరాబాదులో జరిగిన మల్టిపుల్ కౌన్సిల్ క్యాట్, ఎల్సిఐఎఫ్ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఇంటర్నేషనల్ ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ లయన్ మార్క్ ఎస్. లయోన్ చేతుల మీదుగా తొర్రూరు క్లబ్ ఒక పిఎంజెఎఫ్, మూడు ఎంజెఎఫ్ లు చేసినందుకు గుర్తింపు ప్రశంసా పత్రము అందుకున్న క్లబ్ ప్రెసిడెంట్ లయన్ రామ నర్సయ్య కు క్లబ్ ప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిస్టిక్ ఎవల్యూషన్ చైర్మన్ రేగురి వెంకన్న,రీజియన్ చైర్మన్ దామెర సరేష్, జోన్ చైర్మన్ చిదురాల నవీన్, క్లబ్ సెక్రెటరీ ముడుపు రవీందర్ రెడ్డి, క్లబ్ ట్రెజరర్ వజినపల్లి శ్రీనివాస్, క్లబ్ జాయింట్ సెక్రెటరీ బోనగిరి శంకర్, లయన్ యశ్వంత్,కాటన్ పర్చేస్ ఆఫీసర్ విజయేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నేత్రాల సేకరణ




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) డిసెంబర్ 15:** మండలంలోని ఖానాపురం గ్రామానికి చెందిన పబ్బాలా పాపయ్య మృతి చెందడంతో సోమవారం వారి కుటుంబ సభ్యులు నేత్ర దానానికి అంగీకరించడంతో కూల్ గ్యాట్ డాక్టర్ పి.కిరణ్ కుమార్ నేత్రాలను సేకరించగా క్లబ్ అధ్యక్షులు డాక్టర్ రామ నరసయ్య ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రికి పంపిణీ చేశారు. నేత్రదానం చేసేందుకు ప్రోత్సహించిన కుటుంబానికి క్లబ్ తరఫున క్వింటా బియ్యం, నిత్యవసర సరుకులు అందజేశారు.ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రెటరీ ముడుపు రవీందర్ రెడ్డి,క్లబ్ ట్రెజరర్ వజినపల్లి శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ బోనగిరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మాపురం గ్రామ ఉప సర్పంచ్‌గా సిరిపాటి విశాల్ ఏకగ్రీవ ఎన్నిక

### గ్రామ సర్పంచ్ సునితా వీరారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో తీర్మానం



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో/తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) డిసెంబర్ 15:** అమ్మాపురం గ్రామంలో గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ ఎన్నిక సోమవారం ఏకగ్రీవంగా జరిగింది. గ్రామ సర్పంచ్ ముద్దం సునితా వీరారెడ్డి ఆద్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో బీజేపీ మండల ఉపాధ్యక్షులు సిరిపాటి విశాల్ ను ఉప సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.నూతనంగా ఉప సర్పంచ్‌గా ఎన్నికైన సిరిపాటి విశాల్‌కు గ్రామ సర్పంచ్ ముద్దం సునితా వీరారెడ్డి మరియు వార్డు సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.?ఈ సందర్భంగా,బీజేపీ తొర్రూరు రూరల్ మండలం అధ్యక్షుడు గట్టు రాంబాబు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఉప సర్పంచ్ సిరిపాటి విశాల్‌ను, మరియు నూతనంగా గెలుపొందిన వార్డు సభ్యులను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.గ్రామాభివృద్ధికి కృషి చేయాలని వారు ఆకాంక్షించారు. బీజేపీ నాయకులు గుండా సురేష్, పురాణపు బూబా మహేష్, గంధం యాకమ్మ, గంధం సైదులు, కిన్నెర శ్రీనివాస్, కిన్నెర శివాజీ, కిన్నెర రాజ్ కుమార్, సిరిపాటి వెంకటేష్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# రెండో విడత గెలిచిన సర్పంచ్ అభ్యర్థులకు శుభాకాంక్షలు

- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్



**తొలి అక్షరం/ఖమ్మం డిసెంబర్ 15 :** ఖమ్మం జిల్లాలో రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచులుగా విజయం సాధించిన వారికి జిల్లా కాంగ్రెస్ కమిటీ తరఫున జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థులు విజయం సాధించడంలో కృషిచేసిన కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు అభినందనలు తెలియజేశారు. 42శాతం బీసీ రిజర్వేషన్లు అధికారికంగా వచ్చిన తర్వాతే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించాలని రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య చెప్పడం ఒక విధంగా రాష్ట్రంలో మోసం చేయడమే నన్నారు. బిజెపి ఎంపీ (రాజ్యసభ) అయిన ఆర్. కృష్ణయ్య బీసీలపై ప్రేమ ఉంటే రాష్ట్ర అసెంబ్లీలో ఆమోదించి గవర్నర్ కి పంపిన బిల్లు రాష్ట్రపతి వద్ద ఉన్నది బీజేపీకి బీసీల పైన చిత్తశుద్ధి ఉంటే వెంటనే బిల్లు పాస్ చేయించాలి. చేయవలసిన పని చేయకుండా కేవలం ఎన్నికలు వద్దు అనడం. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేస్తున్న కృషిని శంకించడమే. కాంగ్రెస్ ప్రభుత్వం 42శాతం బీసీ రిజర్వేషన్ విషయంలో క్లారిటీగా ఉంది. ఇప్పటివరకు జిల్లాలో జరిగిన గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ పరంగా 42శాతం రిజర్వేషన్లు ఇవ్వడం జరిగింది. అంతే కాకుండా మూడో దశ పంచాయతీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ అభ్యర్థుల అత్యధిక పంచాయతీలు సాధించేలా కృషి చేయాలని కోరారు.

# గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తా...

- అందుబాటులో ఉండి ప్రజలను ఆదుకుంటా...
- బ్యాట్ గుర్తుపై ఓటు వేసి గెలిపించండి
- కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి బండి వీరబాబు



**తొలి అక్షరం/ఖమ్మం డిసెంబర్ 15 :** మర్లపాడు గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా గెలిపిస్తే గ్రామాని అభివృద్ధి చేస్తానని బండి వీరబాబు అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్ట రాఘమై దయానంద్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఆదేశాలు ఆశీస్సులు వారి దయతో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని అన్నారు. మండలంలో మర్లపాడు గ్రామపంచాయతీ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా పోటీలో ఉన్నానని బ్యాట్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు. సర్పంచ్ అభ్యర్థిగా గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేసుకుంటానని అన్నారు. గ్రామంలో ప్రజలందరికీ ఇందిరమ్మ గృహాలను, సిసి రోడ్లు మిగిలిన పనులు అన్నిటిని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సహకారంతో అభివృద్ధికి కృషి చేస్తానని తనవంతుగా బాధ్యతగా శక్తివంచన లేకుండా ఎటువంటి తారతమ్య భేదాలకు తావివ్వకుండా పని చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రతి ఇంటింట ప్రచారం చేపట్టారు. సర్పంచ్ అభ్యర్థిగా గెలిపిస్తే మన పార్టీ అధికారంలో ఉంది గనుక అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. ఎమ్మెల్యే, ముగ్గురు మంత్రుల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధిలోకి తీసుకొని రావడం కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. మర్లపాడు నుండి వెన్నవల్లికి బిటి రోడ్డు కోసం కృషి చేస్తానని, డబల్ బెడ్ రూమ్ ఇల్లలో పూర్తిగా సిసి రోడ్లు ఏర్పాటు చేస్తానని, డ్రైనేజీ వ్యవస్థను పునరుద్దిస్తానని, పంట పొలాలకు వెళ్లే రోడ్లకు గ్రావెల్ నిర్మాణం చేపడతానని పలు హామీలు ఇచ్చారు. గ్రామంలో ప్రతి పేదవారిని ఆదుకునేందుకు నా సాయి శక్తుల కృషి చేశానని అన్నారు. ఇప్పటివరకు ప్రభుత్వం ద్వారా ఇచ్చిన సంక్షేమ పథకాలు అందరికీ అందేలా కృషి చేశానని తెలిపారు. ఈ నెల 17న ఎన్నికలలో కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా, నాతోపాటు 10 మంది వార్డు సభ్యులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, అందరికీ అందుబాటులో ఉండి సేవ చేస్తానని గ్రామ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# సిఐటియు ఆలిండియా మహాసభలను జయప్రదం చేయండి

- సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు



**తొలి అక్షరం/ఖమ్మం డిసెంబర్ 15 :** ఈ నెల 31 నుండి జనవరి 4 వరకు వైజాగ్ లో జరిగే సీఐటీయూ ఆల్ ఇండియా మహాసభలను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు కోరారు. స్థానిక సాయిలీల కోల్డ్ స్టోరేజ్ వద్ద మహాసభల సూచికగా సంఘం ఆలిండియా కమిటీ పిలుపు మేరకు మిర్చిశాఖ ఎగుమతి హమాలీ యూనియన్ సోమవారం ఆధ్వర్యంలో సంఘం జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కార్మికుల పక్షాన నిలబడి పోరాటాలు చేసి సమస్యలను పరిష్కరించగలిగేది సీఐటీయూ మాత్రమేనని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కోడ్ లను తీసుకువచ్చి కార్మికుల సంక్షేమాన్ని విస్మరిస్తుందని ఆరోపించారు. దీనిని రద్దు చేసేందుకు మహాసభల్లో చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. మహాసభల విజయవంతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు భూక్య శ్రీనివాస్, బండారు యాకయ్య, త్రీటౌన్ సిఐటియు, కన్వీనర్ యర్రా మల్లికార్జున్, మిర్చి కోల్డ్ ఎగుమతి శాఖ హమాలీ నాయకులు హెచ్ పీరయ్య, హెచ్ వెంకటేశ్వర్లు, రామకృష్ణ, వీరస్వామి, నూకల నాగేశ్వరరావు, స్వామి భూక్యా సుభద్ర, సైదమ్మ హెచ్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర అవతరణ కోసం అమరజీవి త్యాగం మరువనిది



**తొలి అక్షరం/పత్తికొండ రూరల్ డిసెంబర్ 15:-** ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం మరువలేనిదని, నేడు ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు గౌరవించాలని పత్తికొండ ఆర్డిఓ భరత్ నాయక్ అన్నారు. సోమవారం కర్నూలు జిల్లా పత్తికొండ ఆర్డీవో కార్యాలయంలో అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఆర్డీవో కార్యాలయ సిబ్బంది నివాళులర్పించారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ఆయన ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలు వదిలిన మహానుభావుడని ఆర్డీవో కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ పరమైన సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలి: తాసిల్దార్ యామిని



**తొలి అక్షరం/ఓబులవారిపల్లి అక్టోబర్ 15:-** ఓబులవారిపల్లి మండలంలో ఉన్న 22 పంచాయతీలోనూ ఉన్నటువంటి రెవిన్యూ గ్రామపంచాయతీలలో రెవిన్యూ పరమైన సమస్యలు రైతులకు సంబంధించి అలాగే ప్రజలకు సంబంధించి ఎటువంటి సమస్య వచ్చినా వాటి పరిష్కారం మార్. చూపాలని ఓబులవారిపల్లి తాసిల్దార్ యామిని సూచించారు సోమవారం గ్రీవెన్స్ సిటీ సందర్భంగా ఆమె అధికారులతో సమావేశమయ్యారు పంచాయతీ వారీగా గ్రామ రెవెన్యూ అధికారులతో పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఈ పాస్బుక్ ముటేషన్. ఆన్లైన్ భూమి కొలతలు భూములు బాగా శారం తదితర సమస్యలు వినిత పత్రాల ద్వారా వచ్చాయన్నారు అలాగే వీఆర్వోలు ఏవైనా సమస్య పరిష్కారం కానాటివి తమ దృష్టికి వస్తే వాటిని పరిశీలించి ఏ పరిధిలో అవుతాయి వాటి వివరాలు రైతులకు తెలియజేయాలన్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ సిద్దేశ్వర రావు మండల సర్వేయర్ నాగ లక్ష్మి మండల ఆర్ ఐ మల్లికార్జున్రెడ్డి వీఆర్వోలు రాజు మనోహర్ భాస్కర్ శంకరయ్య కొర్లకుంట విఆర్ఓ తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థుల భవిత కోసం 'పోక్సో చట్టం'పై అవగాహన

### - నారాయణ జూనియర్ కళాశాలలో ఏవీఎస్, ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో కార్యక్రమం

**తొలి అక్షరం/గుంతకల్లు డిసెంబర్ 15:** విద్యార్థులకు భవిష్యత్తుపై అవగాహన కల్పించే ఉద్దేశంతో ఏవీఎస్ మరియు ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో గుంతకల్లు పట్టణంలోని నారాయణ జూనియర్ కళాశాలలో సోమవారం పోక్సో చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కసాపురం స్టేషన్ ఎస్.ఐ. వెంకటస్వామి, రూరల్ ఎస్.ఐ. గాయత్రి హాజరయ్యారు. వీరు విద్యార్థినీ విద్యార్థులకు పోక్సో చట్టం గురించి వివరంగా వివరించి, అవగాహన కల్పించారు.ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడంలో శక్తి పోలీస్ టీం కూడా పాలు పంచుకుంది.పాల్గొన్నవారు: ఏవీఎస్ అనంతపురం జిల్లా అధ్యక్షులు వాల్మీకి వంశీ ఏవీఎస్ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి వసీం ఖాన్ ఎన్ఎస్‌యూఐ గుంతకల్లు నియోజకవర్గం అధ్యక్షులు అక్షయ్ యాదవ్ ఏవీఎస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు లలిత్, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు

# దారి వివాదంతో ఉద్రిక్తత..

### - హరినాథ్‌కు గాయం..కేసు నమోదు.

**తొలి అక్షరం/తొండూరు డిసెంబర్ 15:-**

మండల పరిధిలోని మల్లెల గ్రామంలో దారి విషయంలో ఇద్దరి మధ్య జరిగిన వివాదం ఘర్షణకు దారి తీసింది.గ్రామానికి చెందిన నాగయ్య, హరినాథ్‌ల మధ్య మాటామాట పెరిగి చివరకు గొడవగా మారింది.ఈ ఘటనలో హరినాథ్‌కు తలపై గాయం కాగా..కుటుంబ సభ్యులు అతడిని వెంటనే సమీప ఆసుపత్రికి తరలించారు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకున్నారు.ఇరు వర్గాల నుంచి వివరాలు సేకరించిన అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

# మెస్సీ ప్రతీ అడుగూ కొన్ని వందల కోట్లే..!



లియోనల్ మెస్సీ మన గడ్డ మీద అడుగుపెడుతున్నాడు అంటే ఫుట్ బాల్ అభిమానులంతా అతని ఆటను చూడొచ్చు అని ఆశపడ్డారు. ప్రపంచంలో అత్యధిక మంది వీక్షించే ఈ గేమ్‌లో గొట్ వస్తున్నాడు అంటే... కళ్ల ముందే మాయచేసే అతని పాదాల మాయాజాలాన్ని ప్రత్యక్షంగా చూడొచ్చని సగటు అభిమాని ఆశపడ్డాడు. హైదరాబాద్‌లో మెస్సీకి..తెలంగాణ సీఎంకు మ్యాచ్ ఉంటుందని కూడా ప్రచారం చేశారు. కానీ మెస్సీ మన హైదరాబాద్‌లోనే కాదు.. కోల్‌కతా, ముంబైలలో ఎక్కడా మ్యాచ్ ఆడలేదు. ఫుట్‌బాల్ అంటే పిచ్చి ఉన్న కోల్‌కతా ప్రేక్షకులైతే.. మైదానాన్ని ధ్వంసం చేసి పడేశారు. జనాలు అంత అశపడుతున్నా.. మెస్సీ ఎందుకు కాలు కదపలేదు. హైదరాబాద్‌లో అయినా కోల్‌కతానే కాదు.. ఇంకెక్కడా మెస్సీ ఎగ్జిబిషన్ మ్యాచ్‌లు ఆడడు. దీనికి కారణం ఈగో కాదు ..దీనికి అనేక ఆర్థిక లావాదేవిలు, స్పోర్ట్స్ మేనెజ్‌మెంట్, రిస్క్ అసెస్‌మెంట్, ఇన్సూరెన్స్ ఇలా చాలా కారణాలున్నాయి. మెస్సీ అనే వ్యక్తి కేవలం ఓ ఫుట్ బాలర్ కాదు. అతను వేల కోట్ల రూపాయల అసెట్. అతని ప్రతీ అడుగూ కొన్ని వందల కోట్లతో ముడిపడి ఉంటుంది. అతను మాట్లాడినా.. కాలు కదిపినా లేదా కదపకపోయినా.. చాలా "లెక్కలు" ఉంటాయి. ఖాళీగానే ఉన్నాడు కదా.. ట్రాక్ ప్యాంట్ ఎందుకు.. షార్ట్స్ వేసుకుని వచ్చేయొచ్చుగా అన్నట్లు ఉండదు. అవును.. .మీరు చదివింది నిజమే.. మెస్సీ పాదాల విలువ 1 బిలియన్ డాలర్.. అక్షరాలా 9వేల కోట్లు. అందులో ఎడమపాదానికే 7వేల కోట్ల ఇన్సూరెన్స్ ఉందని అంచనా. మెస్సీ కాళ్లు సాధారణ కాళ్లు కావు. అంతర్జాతీయ స్పోర్ట్స్ ఇన్సూరెన్స్ అంచనాల ప్రకారం, అతని కెరీర్‌లో వివిధ దశల్లో మెస్సీ కాళ్లకు సుమారు 700 మిలియన్ డాలర్ల నుంచి 1 బిలియన్ డాలర్ల వరకు ఇన్సూరెన్స్ ఉందని అంచనా. ఈ సంఖ్యలు అధికారికంగా బయటకు రావు. కానీ విలువ ఎంత భారీదో చెప్పడానికి ఇవే చాలు.అవును.. .మీరు చదివింది నిజమే.. మెస్సీ పాదాల విలువ 1 బిలియన్ డాలర్.. అక్షరాలా 9వేల కోట్లు. అందులో ఎడమపాదానికే 7వేల కోట్ల ఇన్సూరెన్స్ ఉందని అంచనా. మెస్సీ కాళ్లు సాధారణ కాళ్లు కావు. అంతర్జాతీయ స్పోర్ట్స్ ఇన్సూరెన్స్ అంచనాల ప్రకారం, అతని కెరీర్‌లో వివిధ దశల్లో మెస్సీ కాళ్లకు సుమారు 700 మిలియన్ డాలర్ల నుంచి 1 బిలియన్ డాలర్ల వరకు ఇన్సూరెన్స్ ఉందని అంచనా. ఈ సంఖ్యలు అధికారికంగా బయటకు రావు. కానీ విలువ ఎంత భారీదో చెప్పడానికి ఇవే చాలు.ఇన్సూరెన్స్ ఉందికదా.. ఇక ఆడటానికి ఏమైంది అనుకోవచ్చు. ఈ బీమా అనేది అధికారిక మ్యాచ్‌లు, యూరో లీగ్ వంటి పెద్ద వాటికే కవర్ అవుతుంది. దేశాల మధ్య పోటీలు, ప్రతిష్టాత్మక లీగ్‌మ్యాచ్‌లకు ..వాటి ప్రాక్టీస్ సెషన్లు క్లబ్ అనుమతించిన ట్రైనింగ్ సెషన్లువంటి వాటికి మాత్రమే ఇవి వర్తిస్తాయి. అయితే ఎగ్జిబిషన్, చారిటీ, ప్రమోషనల్ మ్యాచ్‌లు మాత్రం ఈ పరిధిలోకి ఆటోమేటిగ్‌గా వచ్చేయవు. ఎగ్జిబిషన్ మ్యాచ్‌ను కవర్ చేయాలంటే క్లబ్, మెడికల్ టీమ్, ఇన్సూరెన్స్ కంపెనీమూడు కలిసి ప్రత్యేక అనుమతి ఇవ్వాలి. అదనంగా కోట్లలో ప్రీమియం చెల్లించాలి. అంతా చేసినా రిస్క్ మాత్రం అలాగే ఉంటుంది. ఇలాంటి మ్యాచ్‌లతో గాయం అయితే కేరీర్ మొత్తం ఆగిపోతుంది. అది మెస్సీ ఒక్కడికే ఇబ్బంది కాదు. కొన్ని వేల కోట్ల రూపాయల వ్యాపారా సామ్రాజ్యం దెబ్బతింటుంది. అందుకే పెద్దగా ప్రయోజనం లేని ఎగ్జిబిషన్ చారిటీ మ్యాచ్‌ల కోసం క్లబ్‌లు మెస్సీ లాంటి ఆటగాడితో రిస్కులు చేయవ్.. కాబట్టి చాలా కఠినంగా ఈ మ్యాచ్‌లకు 'నో' చెబుతారు, మెస్సీ లాంటి ఆటగాడు.. వన్ టైమ్ వండర్ కాదు.. ఈ ఒక్కరోజుకే స్టార్ కాదు. అతనొక లాంగ్‌టర్మ్.. హై రిటర్న్ అసెట్. బిజినెస్ పరిభాషలో అతనొక ఆస్తి.. అతనే ఓ ఆర్థిక వ్యవస్థ. కాబట్టి అలాంటి వ్యవస్థను కాపాడేందుకు అన్ని ప్రయత్నాలూ జరుగుతాయి. ఇదంతా మనం షార్ట్స్ వేసుకుని.. బూట్లు తగిలించుకుని గ్రౌండ్‌లోకి దిగినంత ఈజీ కాదు.

# రిషబ్ పంత్ రికార్డ్ బ్రేక్ అవుతుందా..




ఇండియన్ ప్రీమియర్ లీగ్ 19వ సీజన్ మినీ వేలం క్రికెట్ అభిమానుల్లో భారీ ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఈ మినీ వేలం డిసెంబర్ 16వ తేదీ మధ్యాహ్నం 2:30 గంటలకు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోని అబుదాబిలో షురూ కానుంది. మొత్తం 10 జట్లు కలిపి రూ. 237.55 కోట్ల పర్స్ అందుబాటులో ఉండగా, సుమారు 350 మంది ఆటగాళ్లు వేలంలోకి ఎంట్రీ ఇవ్వనున్నారు. అయితే జట్లలో ఖాళీలు పరిమితంగా ఉండటంతో.. వీరిలో కేవలం 77 మంది ఆటగాళ్లకు మాత్రమే ఒప్పందాలు దక్కే అవకాశం ఉంది. ఈ మినీ వేలంలో బేస్ ధరల విషయంలోనూ ఆసక్తికర అంశాలు వెలుగులోకి వచ్చాయి. అత్యధికంగా 40 మంది ఆటగాళ్లకు రూ. 2 కోట్ల బేస్ ధర ఉండగా, అత్యల్పంగా 227 మంది ఆటగాళ్లకు రూ. 30 లక్షల బేస్ ధర నిర్ణయించారు. సాధారణంగా మినీ వేలంలో జట్లు కొద్దిమంది కీలక ఆటగాళ్లపై భారీ మొత్తాలు వెచ్చిస్తుంటాయి. ఇప్పటివరకు వేలం చరిత్రలో ఆరుగురు ఆటగాళ్లు రూ. 16 కోట్లకు పైగా ధరకు అమ్ముడుపోయారు. గత మెగా వేలంలో రిషబ్ పంత్ రూ. 27 కోట్లకు లక్నో సూపర్ జెయింట్స్ కొనుగోలు చేయడంతో చరిత్రలోనే అత్యంత ఖరీదైన ఆటగాడిగా నిలిచాడు. ఈ వేలాన్ని భారత క్రికెట్ నియంత్రణ మండలి నిర్వహిస్తోంది. ఐపీఎల్ తో పాటు ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ ను కూడా భారత క్రికెట్ నియంత్రణ మండలినే నిర్వహిస్తుంది. ఈసారి కూడా వేలం నిర్వాహకురాలిగా మల్లికా సాగర్ బాధ్యతలు చేపట్టనుంది. డిసెంబర్ 16న ఒకే రోజు ఈ మినీ వేలం పూర్తవుతుంది. ఐపీఎల్ లో ప్రతి మూడేండ్లకు ఓసారి మెగా వేలం జరుగుతుంది. ఆ సమయంలో జట్లు కేవలం ఆరుగురు ఆటగాళ్లను మాత్రమే నిలుపుకోగలవు. అయితే మెగా వేలాల మధ్యలో, జట్లకు అవసరమైన మార్పులు చేసుకునేందుకు మినీ వేలాలు నిర్వహిస్తారు. 2025 ఐపీఎల్ కోసం ఇప్పటికే మెగా వేలం పూర్తవడంతో, 2026, 2027 సీజన్ల కోసం ఈ మినీ వేలాలు నిర్వహిస్తున్నారు. ఈ వేలాల్లో తక్కువ మంది ఆటగాళ్లు మాత్రమే కొనుగోలు చేస్తారు. కాబట్టి వీటిని మినీ వేలాలుగా పిలుస్తారు. ప్రపంచవ్యాప్తంగా 1,390 మంది ఆటగాళ్లు ఈ వేలానికి నమోదు చేసుకున్నప్పటికీ.. జట్ల ఆసక్తిని బట్టి 350 మంది ఆటగాళ్లను మాత్రమే షార్ట్‌లిస్ట్ చేసింది. రేపటి వేలంలో ఈ ఆటగాళ్లకే అవకాశం లభించనుంది. జట్లలో ఖాళీల విషయానికి వస్తే, కోల్‌కతా నైట్ రైడర్స్ వద్ద అత్యధికంగా 13 ఖాళీలు ఉన్నాయి. వారు ఇప్పటివరకు కేవలం 12 మంది ఆటగాళ్లను మాత్రమే నిలుపుకున్నారు. పంజాబ్ కింగ్స్ వద్ద మాత్రం కేవలం నాలుగు ఖాళీలే ఉన్నాయి. ముంబై ఇండియన్స్, గుజరాత్ టైటాన్స్ వద్ద ఐదు ఖాళీలు ఉన్నాయి. ఒక జట్టులో గరిష్టంగా 25 మంది ఆటగాళ్లు ఉండే అవకాశం ఉంది. పర్స్ పరంగా చూసినట్లయితే.. కోల్‌కతా నైట్ రైడర్స్ వద్ద రూ. 64.30 కోట్లతో అత్యధిక మొత్తం అందుబాటులో ఉంది. చెన్నై సూపర్ కింగ్స్ వద్ద రూ. 43.40 కోట్లు ఉన్నాయి. ముంబై ఇండియన్స్ వద్ద మాత్రం కేవలం రూ. 2.75 కోట్ల పర్స్ మాత్రమే మిగిలి ఉంది. ఢిల్లీ క్యాపిటల్స్, లక్నో సూపర్ జెయింట్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్లు రూ. 21 నుంచి రూ. 26 కోట్ల మధ్య పర్స్ కలిగి ఉన్నాయి. పది జట్లు ఇప్పటివరకు 173 మంది ఆటగాళ్లను నిలుపుకున్నాయి. వీరిలో 45 మంది విదేశీ ఆటగాళ్లు ఉన్నారు. మొత్తం 250 మంది ఆటగాళ్లను జట్లు కలిగి ఉండే అవకాశం ఉంది. అందులో 80 మంది విదేశీయులు ఉండాలి. అంటే ఈ మినీ వేలంలో 77 స్లాట్లు మాత్రమే ఉన్నాయి. వాటిలో 25 విదేశీ ఆటగాళ్లకు, 52 భారతీయ ఆటగాళ్లకు అవకాశం ఉంటుంది. వేలానికి ముందు ట్రేడింగ్ విండోలో ఎనిమిది మంది ఆటగాళ్లు జట్ల మధ్య ఎక్స్ఛేంజ్ అవుతుంటారు. సంజు సామ్సన్ రాజస్థాన్ నుంచి చెన్నైకి, రవీంద్ర జడేజా చెన్నై నుంచి రాజస్థాన్‌కు, మహమ్మద్ షమీ హైదరాబాద్ నుంచి లక్నోకు మారడం ఈ ట్రేడ్లలో ముఖ్యమైనవిగా ఉన్నాయి. మినీ వేలంలో ఆటగాళ్ల నిలుపుదలపై లిమిట్ లేదు. జట్లు కావాలంటే తమ మొత్తం జట్టును నిలుపుకోవచ్చు. బేస్ ధరలు రూ. 30 లక్షల నుంచి రూ. 2 కోట్ల వరకు ఉంటాయి. వేలం అంతర్జాతీయ ఆటగాళ్లతో ప్రారంభమవుతుంది. మొదట బ్యాట్స్‌మెన్, ఆల్‌రౌండర్లు, వికెట్‌కీపర్లు, బౌలర్లు అనే క్రమంలో పేర్లు వస్తాయి. ఆ తర్వాత అన్‌క్యాప్డ్ ఆటగాళ్ల వేలం జరుగుతుంది. చివర్లో యాక్సిలరేటెడ్ రౌండ్ ద్వారా మిగిలిన ఖాళీలను భర్తీ చేస్తారు. మొత్తానికి.. 19వ సీజన్ మినీ వేలం జట్ల వ్యూహాలు, యువ ఆటగాళ్ల భవితవ్యాలు.. అలాగే భారీ బిడ్డింగ్‌లతో మరోసారి క్రికెట్ ప్రపంచ దృష్టిని ఆకర్షించనుంది. ఈసారి రిషబ్ పంత్ రికార్డును ఎవరు బ్రేక్ చేస్తారో చూడాల్సిందే.



# మెస్సిని కలిసిన జై షా

అర్జెంటినా ఫుట్‌బాస్ దిగ్గజం లియోనల్ మెస్సి గోట్ టూర్ ఆఫ్ ఇండియా పర్యటన ముగిసింది. సోమవారం దిల్లీ ఈవెంట్‌తో మెస్సి టూర్ కంప్లీట్ అయ్యింది. మూడు రోజులుగా భారత పర్యటనలో ఉన్న మెస్సి సోమవారం దిల్లీలో సందడి చేశాడు. దిల్లీ అరుణ్ జైట్లీ స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మెస్సి పాల్గొన్నాడు. ఈ సందర్భంగా మెస్సిని ఐసీసీ ఛైర్మన్ జై షా, దిల్లీ సీఎం రేఖా గుప్తా, డీడీసీఏ అధ్యక్షుడు రోహన్ జైట్లీ కలిశారు.మెస్సికి జై షా స్పెషల్ గిఫ్ట్ ఇచ్చారు. మెస్సికి భారత క్రికెట్ జట్టు జెర్సీ, బ్యాట్‌ను బహుకరించాడు. అలాగే మరో రెండు నెలల్లో ప్రారంభం కానున్న టీ20 ప్రపంచకప్ మ్యాచ్ టికెట్ ఇచ్చారు. ఈ టోర్నీలో భారత్ తొలి మ్యాచ్‌లో %ఖూూ%ను ఢీ కొట్టింది. ఫిబ్రవరి 7న వాంఖడే వేదికగా జరిగే ఈ మ్యాచ్‌ను చూసేందుకు రావాలని మెస్సిని జై షా కోరాడు. ఈ మేరకు మ్యాచ్‌కు సంబంధించిన టికెట్‌ను అతడికి అందించాడు. ఇక ఈ ఈవెంట్‌లో మెస్సి పిల్లలతో కలిసి కాసేపు ఫుట్‌బాల్ ఆడాడు. అతడిని చూసేందుకు వేలాది ప్రేక్షకులు వచ్చారు.ఈ సందర్భంగా మెస్సి స్టేడియంలోని ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలిపాడు. తాను మళ్లీ కచ్చితంగా భారత్‌కు వస్తానని చెప్పాడు. "భారత్‌లో గతకొన్ని రోజులుగా మీరు నాపై చూపిస్తున్న ప్రేమకు ధన్యవాదాలు. ఇది నాకు ఓ ప్రత్యేకమైన అనుభవం. ఇక్కన నేను ఉన్నది మూడు రోజులే. తక్కువ సమయంలోనే మీ నుంచి ఇంత ప్రేమ పొందడం చాలా అద్భుతంగా ఉంది. నాపై మీకు అభిమానం ఉంటుందని తెలుసు. కానీ ఇక్కడ ప్రత్యక్షంగా అనుభవించడం అద్భుతంగా ఉంది. మీ ప్రేమకు ధన్యవాదాలు. కచ్చితంగా ఏదో ఒక రోజు మళ్లీ భారత్‌కు వస్తాను. అందరికీ ధన్యవాదాలు" అని మెస్సి తెలిపాడు.కాగా, ఈ టూర్‌లో మెస్సి తొలుత కోల్‌కతా ఈవెంట్‌లో పాల్గొన్నాడు.

# చరిత్ర సృష్టించిన టీమిండియా



భారత స్క్వాష్ మిక్స్‌డ్ టీమ్ చరిత్ర సృష్టించింది. తొలి ప్రపంచకప్ టైటిల్‌ను ముద్దాడింది. ఆదివారం చెన్నై వేదికగా జరిగిన ఫైనల్లో భారత్ 3-0తో టాప్ సీడ్ హాంకాంగ్‌ను ఓడించి విశ్వవిజేతగా నిలిచింది. స్క్వాష్ ప్రపంచకప్ గెలిచిన తొలి ఆసియా జట్టుగా చరిత్రకెక్కింది. 2023లో కాంస్యం నెగ్గిన తర్వాత స్క్వాష్ క్రీడలో టీమిండియాకు ఇదే అత్యుత్తమ ప్రదర్శన. టోర్నీ మొత్తం ఆధిపత్యం ప్రదర్శించిన భారత జట్టు ఓటమెరుగని జట్టుగా ప్రపంచకప్‌ను కైవసం చేసుకుంది. ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, ఈజిప్టు తర్వాత ఈ టైటిల్ నెగ్గిన జట్టుగా టీమిండియా నిలిచింది.ఫైనల్లో సీనియర్ ప్లేయర్ జోష్న చినప్ప, అభయ్ సింగ్, 17 ఏళ్ల సెన్సేషన్ అనాహత్ సింగ్ కళ్లు చెదిరే ప్రదర్శనతో భారత విజయంలో కీలక పాత్ర పోషించారు. ఫైనల్లో ముందుగా పురుషుల సింగిల్స్ మ్యాచ్ జరగ్గా అభయ్ సింగ్ 3-0 (7-1, 7-4, 7-4)తో హాంగ్ కాంగ్ అలెక్స్ లౌను ఓడించాడు. వరుసగా మూడు సెట్లను కైవసం చేసుకున్నాడు.ఆ తర్వాత జరిగిన మహిళల సింగిల్స్ 1లో 17 ఏళ్ల అనహత్ సింగ్ 3-0 (7-2, 7-2, 7-5)తేడాతో టొమాటో హెూను ఓడించింది. మహిళల సింగిల్స్ రెండో మ్యాచ్‌లో జోష్న చినప్ప 3-1(7-3, 2-7, 7-5, 7-1) తేడాతో తన కంటే మెరుగైన ర్యాంక్ కలిగిన కాయిలీని ఓడించింది. ఈ అద్భుత ప్రదర్శనతోస్వర్ణ పతకాన్ని ఖాయం చేసింది. క్వార్టర్ ఫైనల్స్‌లో దక్షిణాఫ్రికాపై 3-0తో విజయ సాధించిన భారత్.. సెమీ-ఫైనల్లో డిఫెండింగ్ ఛాంపియన్ ఈజిప్ట్‌ను కూడా 3-0 తేడాతో మట్టికరిపించింది.

# షాహిన్ అఫ్రిదిపై సస్పెన్షన్

పాకిస్థాన్ ప్రీమియం బౌలర్‌గా చెప్పుకునే షాహీన్ షా అఫ్రిదికి ఘోర అవమానం ఎదురైంది. నిబంధనలకు విరుద్ధంగా బౌలింగ్ చేయడంతో ఫీల్డ్ అంపైర్ అతని బౌలింగ్‌ను రద్దు చేశాడు. ఓవర్ మధ్యలోనే అతనిపై సస్పెన్షన్ విధిస్తూ ఈ చర్యలు తీసుకున్నాడు. ఈ ఘటన ఆస్ట్రేలియా వేదికగా జరుగుతున్న బిగ్‌బాష్ లీగ్‌లో చోటు చేసుకుంది. ఈ అనూహ్య సంఘటనతో అఫ్రిది అవాక్కయ్యాడు. బీబీఎల్‌లో షాహీన్ షా అఫ్రిదికి ఇది అరంగేట్ర మ్యాచ్ కావడం కొసమెరుపు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. బిగ్ బాష్ లీగ్‌లో బ్రిస్బేన్ హీట్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న షాహీన్ షా అఫ్రిది.. మెల్‌బోర్న్ రెనెగేడ్స్‌తో సోమవారం జరిగిన రెండో మ్యాచ్‌లో ఒకే ఓవర్‌లో రెండు బీమర్స్ వేసి సస్పెన్షన్‌కు గురయ్యాడు. మెల్‌బోర్న్ ఇన్నింగ్స్ 18వ ఓవర్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ఓవర్ మూడో బంతిని హైఫుల్ టాస్‌గా వేయగా.. హెల్మెట్‌కు తాకింది. అంపైర్ నోబాల్ ఇవ్వడంతో తొలి బీమర్‌గా వార్నింగ్ ఇచ్చాడు. నాలుగో బంతిని మరోసారి ఔట్ సైడ్ ఆఫ్ దిశగా ఫుల్‌టాస్ వేసాడు. ఈ బంతిని కూడా అంపైర్ వైడ్‌గా ప్రకటించాడు. ఇక ఐదో బంతిని మరోసారి బీమర్ వేయడంతో అంపైర్ నోబాల్ ఇచ్చి బౌలర్‌ను సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించాడు. ఐసీసీ రూల్స్ ప్రకారం ఒకే ఓవర్‌లో రెండు బీమర్స్ వేస్తే బౌలర్‌ను మ్యాచ్ మొత్తం మళ్లీ బౌలింగ్ చేయకుండా సస్పెండ్ విధిస్తారు. షాహిన్ అఫ్రిది విషయంలోనూ ఈ చర్యలే తీసుకున్నారు. మ్యాచ్ రిఫరీ షాహీన్ అఫ్రిదిపై కఠిన చర్యలు తీసుకునే ఛాన్స్ ఉంది. అతని మ్యాచ్ ఫీజులో కోత విధించే అవకాశం కూడా ఉంది. షాహీన్ అఫ్రిది బౌలింగ్‌ను మెక్స్వీనీ పూర్తి చేశాడు. ఈ మ్యాచ్‌లో 2.4 ఓవర్లు వేసిన షాహిన్ షా అఫ్రిది.. 43 పరుగులు సమర్పించుకున్నాడు. ఇందులో 4 ఫోర్లతో పాటు 2 సిక్స్‌లు, 2 వైడ్స్, 3 నోబాల్స్ ఉన్నాయి. బీబీఎల్ అరంగేట్రంలోనే సస్పెన్షన్‌కు గురైన షాహిన్ షా అఫ్రిదిపై సోషల్ మీడియా వేదికగా జోకులు, మీమ్స్ పేలుతున్నాయి. పాపం.. పాక్ ప్రీమియర్ బౌలర్‌కు ఎంత గతిపట్టే అని వ్యంగ్యాస్త్రాలు సంధిస్తున్నారు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన మెల్‌బోర్న్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లకు 212 పరుగుల భారీ స్కోర్ చేసింది. టీమ్ సీఫెర్ట్(56 బంతుల్లో 9 ఫోర్లు, 6 సిక్స్‌లతో 102) సెంచరీతో చెలరేగగా.. ఓలివర్ పీక్(57) హాఫ్ సెంచరీతో రాణించాడు.






# లవన్ ఇన్సూరెన్స్ కంపెనీ విడుదల వాయిదా

తెలుగు, తమిళ ఇండస్ట్రీల్లో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉన్న సెలబ్రిటీల్లో టాప్‌లో ఉంటాడు ప్రదీప్ రంగనాథన్. గతేడాది లవ్‌టుడే సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న ఈ యాక్టర్ ఇప్పటికే డ్రాగన్ , డ్యూడ్ సినిమాలతో మంచి హిట్స్ ఖాతాలో వేసుకున్నాడు. ఈ మల్టీ టాలెంటెడ్ యాక్టర్ నటిస్తున్న చిత్రం లవ్ ఇన్సురెన్స్ కంపెనీ. ఈ సినిమాకు నయనతార భర్త విగ్నేష్ శివన్ దర్శకత్వం వహిస్తున్నాడు.ముందుగా నిర్ణయించిన ప్రకారం ఈ చిత్రాన్ని డిసెంబర్ 18న విడుదల చేయాలనుకున్నారు. అయితే ఎవరూ ఊహించని విధంగా రిలీజ్ వాయిదా పడ్డది. మూవీ త్వరలోనే విడుదల కానుందని యూఎస్ డిస్టిబ్యూషన్ కంపెనీ అధికారికంగా ప్రకటించింది. అయితే కొత్త తేదీ ఎప్పుడనేది మాత్రం చెప్పలేదు. తమిళంతో పాటు తెలుగు, కన్నడ, మలయాళ భాషల్లోనూ ఈ చిత్రం విడుదల కానుందని ఇప్పటికే మేకర్స్ తెలిపారు. తాజా టాక్ ప్రకారం ఈ మూవీని వాలెంటైన్ వీక్‌లో వచ్చే ఫిబ్రవరిలో రిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు. రౌడీ పిక్చర్స్, సెవెన్ స్క్రీన్ స్టూడియో బ్యానర్లపై ఎస్ ఎస్ లలిత్ కుమార్‌తో కలిసి నయనతార నిర్మిస్తుంది. ఈ చిత్రంలో ఎస్‌జే సూర్య, కృతి శెట్టి, యోగి బాబు, సీమాన్, గౌరీ కిషన్, షారా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే విడుదల చేసిన టీజర్‌లో భవిష్యత్‌లో(2040) ప్రేమ ఎలా ఉండబోతుంది అనే కాన్సెప్ట్‌తో ఈ సినిమా రాబోతుందని హింట్ ఇచ్చారు విఘ్నేశ్ శివన్ టీం.




# ఫీమేల్ సెంట్రిక్ రోల్‌లో భాగ్యశ్రీ

మిస్టర్ బచ్చన్ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు హాయ్ చెప్పింది భాగ్యశ్రీ బోర్సే. ఇటీవలే ఆంధ్ర కింగ్ తాలూకా, కాంతా సినిమాలలో కూడా మెరిసింది. కెరీర్లో అతితక్కువ సమయంలోనే క్రేజీ ఆఫర్ కొట్టేసింది. తాజా టాక్ ప్రకారం భాగ్యశ్రీ బోర్సే ఫీ మేల్ సెంట్రిక్ సినిమాను లైన్లో పెట్టిందట. అంతేకాదు వన్ ఆఫ్ ది లీడింగ్ ప్రొడక్షన్ హౌస్ స్వప్నాదత్, ప్రియాంకా దత్ స్వప్నా సినిమా బ్యానర్‌పై ప్రతిష్టాత్మక సినిమాను తెరకెక్కిస్తున్నారు. కంటెంట్ ఓరియెంటెడ్ సినిమాలు చేయడంలో ఎప్పుడూ ముందుంటుంది ఈ బ్యానర్. ఇంకా టైటిల్ ఫిక్స్ కాని ఈ చిత్రానికి డెబ్యూ డైరెక్టర్ రమేశ్ దర్శకత్వం వహిస్తున్నాడు. పవర్ ఫుల్ ఉమెన్ సెంట్రిక్ స్జబెక్టుతో స్క్రిప్ట్ రెడీ చేశాడట రమేశ్. ఇప్పటిదాకా గ్లామరస్ రోల్స్ లో మెరిసిన భాగ్యశ్రీని ఇక నటనకు ఆస్కారమున్న పాత్రలో చూపించబోతున్నాడట డైరెక్టర్. మహారాష్ట్రలోని ఛత్రపతి శంబాజీనగర్‌కు చెందిన ఈ భామ హిందీ ప్రాజెక్టులు యారియాన్, చందూ చాంపియన్‌లో కామియో రోల్స్ లో నటించింది. మిస్టర్ బచ్చన్ సినిమాకు గాను బెస్ట్ ఫీ మేల్ డెబ్యూ ఫర్ తెలుగు అవార్డు అందుకుంది. మరి తాజాగా చేస్తున్న లేడీ ఓరియెంటెడ్ సినిమా భాగ్యశ్రీలోని నయా యాంగిల్‌ను చూపించడం ఖాయమైనట్టేనని ఈ వార్త క్లారిటీ ఇచ్చేస్తుది. మరి భాగ్యశ్రీ ఎలాంటి కథాంశంతో ప్రేక్షకుల ముందుకొస్తుందనేది ఆసక్తికరంగా మారింది.

# బాలీవుడ్ వైపు కాంతారా.. కాంత చూపు



కాంతార చాప్టర్ 1 సినిమాతో పాన్ ఇండియా స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న నటి రుక్మిణి వసంత్ ఇప్పుడు కొత్త దిశగా అడుగులు వేస్తోంది. కాంతార చాప్టర్ 1 చిత్రంలో యువరాణి కనకవతి అనే ప్రతినాయిక పాత్రలో నటించి ప్రేక్షకులను ఆశ్చర్యపరిచిన రుక్మిణి, తన కెరీర్‌లో తొలి పాన్ ఇండియా హిట్ ఇచ్చిన ఆనందాన్ని ఇప్పటికీ ఆస్వాదిస్తున్నట్లు వెల్లడించింది.తెలుగు, కన్నడ చిత్రసీమలకు ఇప్పటికే పరిచయమైన ఈ బ్యూటీ, ఇప్పుడు బాలీవుడ్‌లో అడుగుపెట్టేందుకు సిద్ధమవుతోంది. అదే సమయంలో తమిళ చిత్రాల్లోనూ క్రేజీ ఆఫర్లకు గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నట్లు సమాచారం. బాలీవుడ్‌పై తన ఆసక్తిని బహిరంగంగానే వ్యక్తం చేసిన రుక్మిణి, హిందీ భాషతో తనకున్న అనుబంధమే అక్కడ నటించాలనే తపనకు కారణమని చెప్పింది.హిందుస్థాన్ టైమ్స్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ.. ‘హిందీ నాకు చిన్నప్పటి నుంచే పరిచయం ఉన్న భాష. మా కుటుంబానికి సైనిక నేపథ్యం ఉండటంతో, వివిధ కంటోన్మెంట్ల మధ్య అనుసంధాన భాషగా హిందీ ఉండేది. అందుకే ఆ భాషపై నాకు ప్రత్యేకమైన అనుబంధం ఉంది. ఇప్పటివరకు హిందీలో నటించే అవకాశం రాలేదు. కానీ, ఆ భాషలో నా ప్రతిభను నిరూపించుకోవాలని చాలా ఉత్సాహంగా ఉన్నాను. దేవుడి దయతో త్వరలోనే ఆ ప్రయాణం ప్రారంభమవుతుందని ఆశిస్తున్నాను‘ అని తెలిపింది.రిషబ్ శెట్టి దర్శకత్వంలో తెరకెక్కిన కాంతార చాప్టర్ 1 విడుదలై సంచలన విజయం సాధించగా, ఇందులో రుక్మిణి వసంత్ ప్రతినాయిక పాత్రలో కనిపించి ప్రత్యేకమైన సర్‌ప్రైజ్ ఇచ్చింది. ఆమె అందచందాలు, నటన ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించాయి. ప్రస్తుతం ఈ సినిమా విజయం ఇచ్చిన ఆనందాన్ని పూర్తిగా ఆస్వాదిస్తున్నానని చెప్పిన రుక్మిణి, త్వరలో కాంతార టీమ్ అంతా కలిసి విజయోత్సవాన్ని జరుపుకుంటామని వెల్లడించింది. ఉత్తరాఖండ్, రాజస్థాన్, జార్ఖండ్ సహా దేశం నలుమూలల నుంచి వస్తున్న స్పందనలు తనను ఎంతో ఉత్సాహపరుస్తున్నాయని ఆమె పేర్కొన్నారు. బాలీవుడ్ ఎంట్రీతో పాటు దక్షిణాది భాషల్లోనూ రుక్మిణి వసంత్ కెరీర్ మరింత విస్తరించే అవకాశాలు కనిపిస్తున్నాయని సినీ వర్గాలు భావిస్తున్నాయి.



# 552 కోట్లు వసూలు చేసిన దురంధర్

కలెక్షన్స్ పరంగా సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది బాలీవుడ్ మూవీ 'ధురంధర్'. డిసెంబరు 5న బాక్సాఫీసు ముందుకొచ్చిన ఈ సినిమా ఇప్పటి వరకూ రూ.552 కోట్లు వసూలు చేసింది. ఈ విజయంపై హీరో రణ్‌వీర్ సింగ్ స్పందిస్తూ సోషల్ మీడియాలో ఓ పోస్టు పెట్టారు. ‘అదృష్టానికి మంచి అలవాటు ఉంది. సమయానికి తగ్గట్టు అది మారుతూ ఉంటుంది. కానీ, ఓర్పు చాలా ముఖ్యం‘ అని పేర్కొన్నారు. తన గత చిత్రాల ఫలితాన్ని దృష్టిలో పెట్టుకుని ఇలా రాసినట్టు అనిపిస్తోంది. 2025లో అత్యధిక కలెక్షన్స్ రాబట్టిన భారతీయ చిత్రాల జాబితాలో 'ధురంధర్'ది ప్రస్తుతానికి నాలుగో స్థానం. 'కాంతార: చాప్టర్ 1' తొలి స్థానంలో, 'ఛావా' ద్వితీయ స్థానంలో, 'సైయారా' తృతీయ స్థానంలో ఉన్నాయి. వాస్తవ సంఘటనల ఆధారంగా దర్శకుడు ఆదిత్య ధర్ తెరకెక్కించిన ఈ స్పై యాక్షన్ థ్రిల్లర్ మూవీ సినీ ప్రముఖులనూ విశేషంగా ఆకట్టుకుంది. ఈ సినిమాని మెచ్చిన వారిలో అల్లు అర్జున్ ఒకరు. నిడివి ఎక్కువైనా కంటెంట్ బాగుంటే ప్రేక్షకులు తప్పక ఆదరిస్తారని ఈ సినిమా మూడున్నర గంటలతో మరోసారి రుజువైంది. హీరో రణ్‌వీర్‌తోపాటు కీలక పాత్ర పోషించిన అక్షయ్ ఖన్నాకు ఈ సినిమాతో మరింత పేరొచ్చింది. ఈ సినిమాలో ఇంటెలిజెన్స్ బ్యూరో డైరెక్టర్‌గా నటించిన మాధవన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'ధురంధర్' ట్రైలర్‌లాంటిదని, అసలు సినిమా 'ధురంధర్ 2' అంటూ అభిమానుల్లో అంచనాలు పెంచారు. సీక్వెల్‌లో రణ్‌వీర్ నటన మరో స్థాయిలో ఉంటుందన్నారు. పార్ట్ 1తో పోలిస్తే పార్ట్ 2లో తన పాత్రకు స్కోప్ ఎక్కువ అని మాధవన్ తెలిపారు. 2026 మార్చి 19న 'ధురంధర్ 2' విడుదలకు సన్నాహాలు చేస్తున్నారు.